


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 29 నవంబర్ 2024 | హైదరాబాద్


సంపుటి 18 | సంచిక 38

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


**అనుగ్రహం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, కార్తీక మాసం త్రయోదశి ఉ.7.46 వరకు స్వాతి ఉ.10.19 వర్జ్యం సా.4.26 నుంచి 6.11 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.23 నుంచి 9.08 వరకు తిరిగి మ.12.07 నుంచి 12.52 వరకు



## నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

- కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు
- 1,190 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 360 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- 3.46 శాతం పతనమైన ఇన్ఫోసిస్ షేరు విలువ

5లో

## దేశ రాజధానిలో చక్రం తిప్పుతున్న పవన్



2లో

- పర్యాటక అభివృద్ధికి నూతనోత్తేజం
- గ్రామీణ రహదారుల అభివృద్ధి
- జాతీయ ఉపాధి హామీ పథకంలో గ్రామీణ రహధారులు

దేశవ్యాప్తంగా అందరి కళ్ళూ ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ వైపే చూస్తోన్నాయి. మహారాష్ట్రలో విజయం తరువాత బీజేపీ కొత్త వ్యూహాలకు పదును పెట్టే సమయాన పవన్ ఢిల్లీలో అడుగుపెట్టడం సరికొత్త ప్రాధాన్యతను సంతరించుకుంది.

# మోడీని హత్య చేస్తాం

- ప్లాన్ చేశామంటూ బెదిరింపు ఫోన్ కాల్..!
- ముంబయి ట్రాఫిక్ పోలీసులకు అందిన సమాచారం
- ఓ ఆయుధాన్ని సైతం సిద్ధం చేసుకున్నట్లు తెలిపిన మహిళ
- నిందితురాలి నుంచి వచ్చిన ఫోన్ కాల్‌ను ట్రేస్ చేస్తున్న పోలీసులు



6లో

దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో బెదిరింపు కాల్స్ విపరీతంగా పెరిగిపోయాయి. చంపేస్తామంటూ పొలిటీషియన్స్, సినీ ప్రముఖులకు ఫోన్లు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇటీవలే బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్‌కు ఈ బెదిరింపు కాల్స్ కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈసారి ఏకంగా భారత ప్రధాని నరేంద్రమోడీకి బెదిరింపు కాల్స్ రావడం కలకలం రేపుతోంది. ముంబయి ట్రాఫిక్ పోలీసులకు వరుస ఫోన్ కాల్స్ రావడం తీవ్ర కలకలం రేపుతోంది. తాజాగా గురువారం మరో కాల్ బెదిరింపులకు పాల్పడటంతో పోలీసులు అలర్ట్ అయ్యారు.

# మహా సీఎంగా ఫడ్నవీస్

- బీజేపీ అధిష్ఠానానిదే తుది నిర్ణయమన్న ఏక్ నాథ్ శిందే
- నా దృష్టిలో సీఎం అంటే కామన్ మ్యాన్ అని వ్యాఖ్యలు
- మహాయుతికి చారిత్రక విజయాన్నిచ్చిన ఓటర్లకు ధన్యవాదాలు



6లో

మహారాష్ట్రలో సీఎం పదవిపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్నాథ్ శిందే కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి విషయంలో బీజేపీ నిర్ణయానికి పూర్తి మద్దతిస్తామని, అందుకు తాను అడ్డంకి కాదని పేర్కొన్నారు. థాణేలోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బుధవారం శిందే మాట్లాడారు. మహాయుతి కూటమికి విజయాన్ని అందించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మహా సీఎంగా దేవేంద్ర ఫడణవీస్కు అవకాశం దక్కుతుందనే వార్తలు జోరుగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో శిందే ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఢిల్లీలో పేలుడు.. హైటెన్షన్

- ప్రశాంత్ విహార్‌లో స్వీట్ దుకాణం వద్ద బాంబు పేలుడు
- ఘటన స్థలంలో తెల్లని పౌడర్‌ను గుర్తించిన పోలీసులు

6లో

## ఆర్మీలో అవినీతి ఆరోపణలు

- రక్షణమంత్రి, కీలక అధికారులపై చైనా కొరడా
- ఆర్మీ పీఎల్ఏలో విస్తృత స్థాయిలో దర్యాప్తు

## ఇస్కాన్‌పై నిషేధానికి బంగ్లా కోర్టు నిరాకరణ!

- బంగ్లాదేశ్ జెండాను అగౌరవపరిచారనే ఆరోపణలు
- చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును అరెస్టు చేసిన ఢాకా పోలీసులు
- తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిన పరిస్థితులు
- అనేక చోట్ల హింస, దాడులకు దిగిన ఉద్యమకారులు



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# జార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్

- 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన సోరెన్
- ప్రమాణం చేయించిన గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్
- కార్యక్రమానికి హాజరైన కూటమి నేతలు

పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఆయన సతీమణి సునీత కేజ్రీవాల్‌తోపాటు పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్, సమాజవాదీ పార్టీ అధినేత, మాజీ సీఎం అఖిలేష్ యాదవ్, ఆర్‌జేడీ నేత తేజస్వీ యాదవ్, డీఎంకే నేత, మంత్రి ఉదయనిధి స్టాలిన్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



6లో

## ఎలైట్ యాంటి నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్‌మెంట్ ఏర్పాటు



- అమరావతిలో ఈగల్ హెడ్ క్వార్టర్స్, ప్రత్యేక నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు దిశగా అడుగులు
- జిల్లాకు ఒక నార్కోటిక్స్ కంట్రోల్ సెల్ ఏర్పాటు
- ప్రజల ఆరోగ్యం, రక్షణ, సామాజిక బాధ్యతలో కీలకంగా వ్యవహరించనున్న 'ఈగల్'

వివరాలు-2లో

# రామ్మూర్తినాయుడి కర్మక్రియలకు హాజరైన బాబు



2లో

- కుటుంబ సమేతంగా హాజరైన ఏపీ సీఎం
- తరలివచ్చిన ప్రముఖులు, అభిమానులు, కార్యకర్తలు

స్వగ్రామం నారావారిపల్లెలో సోదరుడు, చంద్రగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడి కర్మక్రియలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. బుధవారం రాత నారావారిపల్లెకు చేరుకున్న సీఎం.. నేడు ఉదయం సోదరుడి కర్మక్రియల్లో పాల్గొన్నారు.


## ఫుడ్ పాయిజన్ వెనక కుట్ర ఉంది

- ఇటీవల పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్
- కుట్ర వెనక ఎవరున్నారు అనేది బయట పెడతాం
- మంత్రి సీతక్క




3లో

## అంతా ఇంతే!




వాళ్ల పరిశ్రమ ఆగిపోవడానికి కారణం మనమేనా సార్

## లోక్ సభ ఎంపీగా ప్రియాంక



6లో

- వయనాడ్ ఉపఎన్నికలో ప్రియాంకాగాంధీ ఘన విజయం
- ప్రియాంకతో ప్రమాణస్వీకారం చేయించిన స్పీకర్ ఓం బిర్లా
- ఓనం చీరను ధరించి, రాజ్యాంగ ప్రతిని పట్టుకుని ప్రియాంక ప్రమాణం

# విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలి

- పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి
- విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అందజేయాలి
- జిల్లాల కలెక్టర్లకు రేవంత్ రెడ్డి ఆదేశం
- వసతిగృహాల్లో తరచూ ఘటనలో చోటుచేసుకోవడంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాల్లలో విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావర ణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువం టి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు.




3లో

## 30వ తేదీన రైతు ఖాతాల్లో డబ్బులు

- గత 3 నెలలుగా రైతుల వివరాలు సేకరించిన వ్యవసాయ శాఖాధికారులు
- తప్పులను సరిచేసినట్లు సీఎంఓ నుంచి సమాచారం

ఏడాది పాలన పూర్తిచేసుకుంటున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం..రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తోంది.



7లో


## తెలంగాణ కాంగ్రెస్ చేతిలో కమలం జాగ్రత్తగా ఉంది

- రాజకీయ లబ్ధి కోసం కమలం, కాంగ్రెస్ నేతలు కలిసికట్టుగా పనిచేస్తున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

7లో



## ఆగిన బాంబుల మోత



6లో

- అమల్లోకి వచ్చిన ఇజ్రాయెల్-హెజ్ బొల్లా కాల్పుల విరమణ ఒప్పందం
- లెబనాన్‌లో ప్రశాంతత- సంబరాలు చేసుకుంటున్న ప్రజలు
- 'విరమణ ఒప్పందం శాశ్వతంగా ఉండాలన్న డిమాండ్

# రైతులను బీఆర్ఎస్ రెచ్చగొడుతోంది

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అధికారులపై దాడులు చేయడానికి రైతులను బీఆర్ఎస్ నేతలు ఉసిగొల్పుతున్నారని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. రైతులకు పంట రుణాలు మాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని తెలిపారు. ఉద్యోగాల నియమకాలు ఇవ్వకుండా 10 సంవత్సరాలు ఏం చేశారు.. గాడిదలు కాశారా అని ప్రశ్నించారు. విద్యా వ్యవస్థను నాశనం చేసి, భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్ కాదా అని నిలదీశారు. మాజీ మంత్రి హరీష్ రావుకు పిచ్చికుక్క కరిసినట్లుగా మాట్లాడుతున్నారని విమర్శలు చేశారు. రైతులకు బోనస్ ఇస్తామంటే హరీశ్‌అంతా బోగస్ అంటున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాలు ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలి కానీ విమర్శలు చేయడానికే బీఆర్ఎస్ ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధ్వజమెత్తారు.

# విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలి

● పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయాలి ● విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అందజేయాలి ● జిల్లాల కలెక్టర్లకు రేవంత్ రెడ్డి ఆదేశం ● వసతిగృహాల్లో తరచూ ఘటనలో చోటుచేసుకోవడంపై సీఎం ఆగ్రహం ● బాధ్యులైన వారిపై వేటు వేయాలని ఆదేశాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాల్లలో విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువం టి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుం టున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుం టుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాశీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్ప వని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవ రైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొల గించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు.విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్ట దంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు.. విద్యార్థుల విష యంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభు త్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విష యంలో కఠినంగా వ్యవహరిస్తామని,బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామ ని ముఖ్యమంత్రి హెచ్చరించారు.వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొంద రు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# పదోన్నతల ఉత్తర్వులు జారీ

●మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన అధికారులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రవాణా శాఖలో డిటిసిలను జే టి సిలుగా, ఆర్టీవో లను డి టి సి లు గా పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది. రవాణా శాఖ లో పెండింగ్ లో ఉన్న పదోన్నతులు కల్పించినందుకు మంత్రి పొన్నం ప్రభా కర్ గారికి జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ గా పదోన్నతులు పొందిన మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్, శివ లింగయ్య డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ గా పదోన్నతులు పొందిన రవీందర్ కుమార్, వాణి, సదానందం, కిషన్, సురేష్ రెడ్డి లు ఈ రోజు హైదరాబాద్ లో మంత్రి గారి నివాసంలో మంత్రి గారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు.మంత్రి పొన్నం ప్రభాకర్ గారి ప్రత్యేక చొరవ వల్లనే ఈ పదోన్నతులు సాధ్యమయ్యాయని వారు తెలిపారు. ఈ సందర్భం గా మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి రవాణా శాఖ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ కుమార్,



తెలంగాణ గ్రూప్ 1 ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భం గా మంత్రి పొన్నం ప్రభాకర్ గారు మాట్లాడుతూ వాహనదారులకు మెరుగైన సేవలు అందించడం ,ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చడం తో పాటు రహదారి భద్రత ను పెంపొందించడానికి కృషి చేయాలని పదోన్నతి పొందిన అధికారులకు మార్గ నిర్దేశనం చేశారు.

# బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై నేను స్పందించను



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తెచ్చు కుంటామని మంత్రి కోమటిరెడ్డి వెం కట్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ -విజయవాడ 65వ జాతీయ రహదారికి వచ్చే జనవరి చివరిలో టెండర్లు పిలిచి మార్చిలోపు ఆరు లైన్ల రహదారిగా మార్చుతామని చెప్పారు. గురువారంగాంధీభవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ..రూ. 30 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీలను ఆహ్వానించి వారితో శంకుస్థాపన చేయిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన విధంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రూ. 500కు సిలిండర్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. త్వరలోనే సీఎం నల్గొండ జిల్లాలో పర్యటిస్తారని.. ఆ తేదీని రేపు ప్రకటి స్తామని చెప్పారు. పలు ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన, మెడికల్ కాలేజ్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడతారని అన్నారు. ఫామ్ హౌస్‌లో ఉన్న కేసీఆర్ గురుకులాకు పోదామంటే తాను వస్తాను.. కానీ పిలగాళ్లు కేటీఆర్, హరీష్ వాఖ్యలపై తాను మాట్లాడనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

# ఫుడ్ పాయిజన్ వెనక కుట్ర ఉంది

● ఇటీవల పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ ● కుట్ర వెనక ఎవరున్నారు అనేది బయట పెడతాం ●మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః ఫుడ్ పాయిజన్ వెనుక కుట్ర ఉందని మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ ఘటనలు రాజకీయ రగడకు దారితీసింది. తాజాగా ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయంపై సీతక్క స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫుడ్ పాయిజన్ వెనుక కుట్ర ఉందని తెలిపారు. కుట్ర వెనక ఎవరున్నారు అనేది బయట పెడతామని అన్నారు. కుట్ర దారులు వెనక అధికారులు ఉంటే.. ఉద్యోగాలు తీసేస్తాం అని హెచ్చరించారు. ఇందులో రాజకీయ పార్టీ కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఇక దిలావర్‌పూర్ లో పరిశ్రమ ఘటనపై మంత్రి మాట్లాడుతూ.. దిలావర్‌పూర్ లో పరిశ్రమకు అనుమతి ఇచ్చింది బీఆర్ఎస్ అని అన్నారు. 2023 లోనే అనుమతి ఇచ్చారని మంత్రి స్పష్టం చేశారు. ఇథనాల్ కంపనీకి అనుమతి ఇచ్చింది బీఆర్ఎస్-బీజేపీ అన్నారు. ప్రజల అభిప్రాయాలు కూడా తీసుకోకుండా అనుమతి ఇచ్చింది కేటీఆర్ అన్నారు. నిశీగ్గుగా మాపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇథనాల్ కంపెనీలో డైరెక్టర్లుగా మాజీ మంత్రి తలసాని కుమారుడు తలసాని సాయి ఉన్నాడని తెలిపారు. ఎక్కడెక్కడో తిరుగుడు ఎందుకు కేటీఆర్.. దిలావర్‌పూర్ పోదాం రండి అని అన్నారు. చిల్లర రాజకీయాలు అవసరమా..? కేటీఆర్ అని మండిపడ్డారు. డ్రామాలు ఆడటం మానుకోవాలని సూచించారు. విచ్చల విడిగా గ్రామ సభలు లేకుండా అనుమతి ఎలా ఇచ్చారని కేటీఆర్ పై మండిపడ్డారు. తలసాని వియ్యకుండు మరో భాగస్వామి అన్నారు. మీ తప్పులు కప్పిపుచ్చుకుని మాపై నిందలు మోపడం కరెక్ట్ కాదన్నారు. కేటీఆర్..నీకు చిత్తశుద్ధి అంటే దిలావర్‌పూర్‌కి రా..? అని సవాల్ విసిరారు. కడప వాళ్లకు కంపనీకి ఇచ్చింది కేటీఆర్ అని సీతక్క తెలిపారు. అన్నీ వివరాలు బయట పెడతామన్నారు. కేటీఆర్‌కు నీతి.. రీతి..జాతీ ఉంటే కంపనీకి అనుమతి ఇచ్చింది నువ్వే అని ఒప్పుకోవాలని అన్నారు. అసెంబ్లీ లో దీనిపై చర్చ చేస్తామన్నారు. స్పీకర్ ముందు చర్చ పెడతామని తెలిపారు. రేపు మీరు ఇచ్చిన అనుమతి వివరాలు బయట పెడతామని సీతక్క తెలిపారు.

# ప్రభుత్వంపై ప్రజల్లో పాజిటివ్ రెస్పాన్స్



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల్లో పాజిటివ్ రెస్పాన్స్ ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. ఇవాళ గురువారం గాంధీభవన్‌లో జీవన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ... ఆదిలాబాద్ - మెదక్ - కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై చర్చ జరిగిందని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తమ అభ్యర్థి గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ సిట్టింగ్ సీటులో మళ్లీ తామే గెలుస్తామని చెప్పారు. అభ్యర్థిని పార్టీ అధిష్ఠానం త్వరలోనే నిర్ణయిస్తుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నిక కోసం ఎన్‌రోల్‌మెంట్ జరుగుతోందన్నారు. లాస్ట్ టైం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను పోటీ చేయమని చెప్పారని గుర్తుచేశారు. రేవంత్ ప్రభుత్వం చేపట్టిన పాజిటివ్ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

# Office of The Returning Officer
# Cosmos Co-operative Bank Ltd.

Cosmos Tower, 1st Floor, Plot No. 6, ICS Colony, Ganeshkhind, University Road, Shivajinagar, Pune- 411007
Phone No.: 020-67085337/38 E-mail: cosmoselectionro2024@cosmosbank.in

## ELECTION OF BOARD OF DIRECTORS - SPECIAL GENERAL BODY MEETING – IMPORTANT DETAILED INFORMATION

As informed to all the Members of Cosmos Co-op. Bank Ltd, Special General Body Meeting for the election of the Board of Directors for the period 2024-25 to 2029-30 is scheduled on Sunday 15th December 2024 at 7.30 am at New English School, Tilak Road, Pune 411030. The election programme regarding the same has already been displayed on the website of the Bank, in all Branches of the Bank, in the Office of Returning Officer and Published in newspapers on 22nd November 2024.

**Following are important communication regarding Election :**

1. As provided in the Bye-laws of the Bank, it is necessary for the Members to produce Photo Identity Card issued by the Bank or any other original Photo Identity Proof acceptable to Election Commission of India. Members will not be allowed to vote and participate in the Special General Body Meeting without original valid Photo Identity Proof as stated above.
2. Bank being multi-state co-operative society, pursuant to Bye Law No. 31A of the Bye Laws of the Bank, total 13 candidates are to be elected. The state/area/category-wise candidates to be elected are as follows:
   a) Principal place of business and radius of 50 kms from it - 2 candidates;
   b) Rest of Maharashtra (area out of 50 kms radius) - 1 candidate;
   c) Telangana and Karnataka - 1 candidate;
   d) Tamil Nadu and Andhra Pradesh - 1 candidate;
   e) Gujarat and Madhya Pradesh - 1 candidate;
   f) Entire area of Operation - 4 candidates;
   g) Scheduled Caste/Scheduled Tribe - 1 candidate;
   h) Women - 2 candidates.
   Total Number of Candidates to be elected - 13 (10 – General (State-wise/territory-wise as above) SC/ST -1, Women - 2)
   The entire area of the Bank shall be considered as one constituency for voters. Voters will have right to elect all13 Directors. For contesting and representing, the contesting candidate should be from the above respective areas. For contesting seats reserved for Scheduled Caste / Scheduled Tribe and Women, there is no bar of state/area wise constituency.
3. The Contesting Candidates must fulfil the eligibility criteria to contest the elections as provided in the Multi State Co-operative Societies Act 2002, Rules made thereunder and Bye-laws of the Bank. Eligibility criteria is prescribed under Bye Law No. 38 of the Bank. Candidate shall be responsible to ensure compliance of the same. Nomination forms and other related documents are available only in the Office of the Returning Officer at above mentioned address.
4. According to the Election Schedule published in the newspaper, nomination forms will be issued and filled from Tuesday, 03rd December 2024 to Friday, 06th December 2024 between 11.00 a.m. to 3.00 p.m. (Every Day) and forms will be available at free of cost in the Office of Returning Officer as stated above. Scrutiny thereof will be conducted on Saturday, 07th December 2024 at 11.00 am.
5. The Multi State Co-operative Societies Act 2002, Rules thereunder and Bye-laws of the Bank are available for information to the Members, in the Office of The Returning Officer. Bye Laws of the Bank are available at the cost of Rs. 100/- + applicable GST.
6. The Election Schedule is already displayed in the Office of the Returning Officer, at the head office of the Bank, all branches of the bank, website of the bank i.e. www.cosmosbank.com and published in news papers.
7. The candidate who is willing to file nomination form in General category is required to deposit amount of Rs. 10,000/- and the candidates willing to file nomination from SC/ST/Women Reserved category is required to deposit amount of Rs. 5,000/-, in cash at the time of submission of nomination form.
8. The final list of voters, will be available for inspection in the Office of the Returning Officer, head office of the Bank and all branches of the Bank on Monday, 02nd December 2024 at 11.00 AM free of cost.
9. The final list of voters, will be published on Monday, 02nd December 2024 as above and final list will be available to members in printed format and in pen drive at the cost of Rs. 15,000/- + GST paid by cash only at the Office of the Returning Officer from 11.00 AM on the same day. Printed Published Final Voter's List will be held authentic in all cases.
10. Polling will be conducted on the following centres:

**Polling Centres and Affiliated Branches**

| Sr. No. | State | Centre | Address | Affiliated Branches |
|---|---|---|---|---|
| 1 | Maharashtra | A) Pune City | New English School, Tilak Road, Pune 411030 | 1. Parvati Darshan 2. Khadki, 3. Gokhalenagar 4. Kothrud 5. Vitthalwadi, 6. Aundh Sanewadi 7. Katraj-Dhankawadi 8. Ganeshnagar 9. Laxmi Road 10. Camp 11. Kasba-Ravivar 12.Deccan Gymkhana 13. Tilak Road |
| | | B) Pune City | Madhav Sadashiv Golwalkar Guruji Mahavidyalay (In the premises of New English School Tilak Road) | 1. Fatima Nagar 2. Sinhgad Road 3. Baner 4. Viman Nagar 5. Hadapsar 6. Gandhi Bhavan 7. Ambegaon (Bk) |
| | | C) Pune City | DES English Medium School (In the premises of New English School Tilak Road) | 1. Paud Road 2. Koregaon Park 3. Warje 4. Aundh Gaon 5. Pashan 6. Kondhwa 7. University Road 8. Satara Road 9. Shaniwar Peth 10. Bibwewadi 11. Katraj Kondhwa 12. Fursungi 13. Shirur 14. Wagholi 15. Rajgurunagar 16. Tathawade 17. Manjari 18. Ravet |
| 2 | | Baramati Branch | Opp. Naigaonkar Hospital Gala NO.1, CTS No.612, D.A.Satav Complex, Silver Jubilee Hospital Road, Baramati 413 102 | 1. Baramati 2.Phaltan |
| 3 | | Chinchwad Branch | Near Jayashree Theatre, Opp. Church, Pune - Mumbai Road "Shri Agrasen Bhavan"- Chinchwad - Pune 411 019 | 1. Chinchwad 2. Pimpri 3.Ajmera 4. Chakan 5. Nigdi 6. Bhosari |
| 4 | | Alandi Branch | Opp.old S.T. Stand 800, Om Sai Sadan, Alandi, Pune 412105 | 1. Alandi |
| 5 | | Dadar Branch | 36/A, Maru Niketan, D L Vaidya Road, Dadar (W), Mumbai – 400 028 | 1.Dadar 2.Chembur 3.Zaveri Bazar 4.Fort 5.Bandra 6.Matunga 7.Girgaon 8.Colaba 9.C P Tank 10. Lower Parel |
| 6 | | Vile Parle Branch | Saraswati Niwas, Plot No.45, TPS1, CT No. 807 A, Hanuman Road, Vile-Parle [E], Mumbai 400 057 | 1. Vileparle 2.Malad (E) 3.Malad (W) 4.Andheri (W) 5.Santacruz 6.Powai 7.Veera Desai Road 8.M V Road 9.Sakinana 10.Daftari Road (Malad) 11.Vakola (Santacruz) 12.Jogeshwari 13.Pump House |
| 7 | | Vashi Branch | Plot No.74, Sector No.17, Persepolis Premises C.O.H.S. Vashi,New Mumbai 400 703 | 1. Vashi Branch 2.Vashi (SDCO) 3. Kalamboli |
| 8 | | Thane Branch | Mauje Naupada S.No.29, CTS No.53, B/2,Mhaskar Building Gokhale Road Thane (West)-400 602 | 1. Thane 2.Mulund (E) 3.Mulund (W) 4. Ghodbandar 5. Ghatkopar 6. I.M.C.S. 7.Airoli 8.Bhandup 9.Amrut Ngr, Ghatkopar |
| 9 | | Dombivali Branch | Tilak Chowk, Tilak Nagar, Sindhudurg Society, Ground Floor, Dombivali (E) - 421 201 | 1. Dombivali 2. Kalyan 3.Ambernath |
| 10 | | Borivali (W) Branch | Off Chandavarkar Road CTS No.534, Shop No. 12 & 14, The Tulsibaug Co-op. Hsg. Society Ltd; Plot No. 17 A, TPS No.1, Ramdas Sutrale Marg, Borivali (West), Mumbai- 400 092 | 1. Borivali (W) 2.Borivali (E) 3.Kandivali 4. Goregaon (E) 5.Goregaon (W) 6.Vasai 7. Bhayander 8.Dahisar 9. Thakur Vidyamandir 10.Eksar Road 11.Avadhoot Ngr, Dahisar (SDCO) 12.Gorai Road |
| 11 | | Chh. Sambhaji Nagar Branch | Hanuman Colony, CTS No. 13000 & 13001, Kandi Tower, New Rokadiya Jalna Road, Chhatrapati Sambhajinagar 431 001. | 1.Chh Sambhaji Nagar 2.CIDCO 3.HUDCO 4.Dashmeshnagar 5.Massia 6.Ahmednagar |
| 12 | | Nashik Branch | Opp. Police Commissioner Office, Sharanpur Trimbak Link Road Gurudarshan, Plot No.13, S.No.719/3/1/B/1, F.P.No.476/C (Part) Of TPS II, Nasik - 422 002 | 1. Nashik 2.Raviwar Karanja 3.Bankar Chowk 4. Nashik Road |
| 13 | | Jalna Branch | Bhokardan Naka Jalna 431203 | 1. Jalna Branch |
| 14 | | Nagpur Branch | Ramdas Peth Opp.Center Point Hotel Ground Floor, Plot No. 4, Central Bazar Road, Nagpur - 440 010 | 1. Nagpur Branch |
| 15 | | Satara Branch | Raviwar Peth, Satara, Keshav Sona Complex, Satara - 415 001. | 1. Satara Branch |
| 16 | | Karad Branch | Manorath Complex, Shop no 5,6,7 & 8 Final plot no 507, TP Scheme No 1, Shaniwar Peth Near City Police Station, Karad – 415110 | 1. Karad Branch |
| 17 | | Laxmipuri Branch | Near Chandrarup, Laxmipuri, C.S. No.1958/59, V-Mart, C Ward, Laxmi Road, Kolhapur - 416 002. | 1.Laxmipuri 2.Shahupuri 3.Ichalkaranji |
| 18 | | Sangli Branch | Rammandir Corner, Yash Aveneue,120/A, Sangli-Miraj Road Sangli-416416 | 1.Sangli |
| 19 | | Solapur Branch | Millenium Square 165,Railway line, Sat Rasta Solapur-413001 | 1.Solapur 2.Latur |
| 20 | | MT Road Branch | M.T.Road, Garud Plot, Bhusawal, Garud Plot, Mamaji Talkies Road, Bhusawal,425201 | 1.M.T.Road 2.Station Road 3.Navi Peth 4. Jalgaon |
| 21 | | Jawahar Road Branch | Opposite to Balaji Market, Near Jaistambha Chowk Plot No. 34, Sheet No 68D, House No. 255/26 A, Jain Bhawan, Jawahar Road, Amaravati - 444601. | 1.Jawahar Road 2.Market Yard 3.Badnera Road 4.Yawatmal |
| 22 | Karnataka | Bengaluru Branch | No. 40/1(176/2), Ground Floor Subbaram Chetty Road, Basavanagudi Bengaluru - 560 004 | 1.Bengaluru 2.Hosur |
| 23 | | Tilakwadi Branch | Tilakwadi, Ground Floor, 'Bhandari Capital',Plot No.129, CST No. 219/1 Khanapur Road Belgaum-590006 | 1.Tilakwadi 2.Maruti Galli 3.Nipani |
| 24 | Madhya Pradesh | Indore Branch | South Tukogunj, 32/2,Shanti Heights Indore 452 001 | 1.Indore 2. Annapurna |
| 25 | Gujarat | Ashram Road Branch | Near Income Tax Office 1st Floor, Cosmos Bank Bhavan, Ashram Road Ahmedabad-380009. | 1.Ashram Road 2.C.G.Road 3.Satellite 4.University Road 5.Nava Vadaj |
| 26 | | Naroda Industrial Estate Branch | GIDC Estate, Naroda KAPSI Hall Ground Floor,Plot No.184 A/1 Ahmedabad-383230 | 1.Naroda Ind. Estate 2.Naroda Road 3.Odhav |
| 27 | | Maninagar Branch | Shop No 6-7, Shyam Villa, near Ratilal Patel Hall, Pushpakunj-Bhairavnath Road, Maninagar,Ahmedabad 380 008 | 1.Maninagar 2.Bapunagar 3.Paldi 4.Relief Road 5. Nadiad Branch |
| 28 | | VIP Road Branch | Kareli Baugh Amit Commercial Complex, Ground Floor, VIP Road,Vadodara – 390018. | 1.VIP Road 2.Alkapuri 3.Kothipol 4.Waghodia Road 5.Sama Road 6.Anand Branch |
| 29 | | Surat Branch | Udhana Darwaja Near Rajkumar Theatre Meridian Tower. Surat - 395 002 | 1.Surat 2.Magob 3.Ankaleshwar |
| 30 | | Vapi Branch | Shop No. 1,2,3 & 4 at Shubham-2, Vapi Daman Road, Challa, Vapi 396191, Gujarat | 1.Vapi |
| 31 | | Morbi Branch | U-6, Upper Ground Floor, near Samay gate. "Sky Mall" Sanala Main Road, Morbi 363641 | 1.Morbi |
| 32 | | Rajkot Branch | Akshar Marg, Off. Amin Marg, Shop No. 2, Pride One, Rajkot-360 001 | 1.Rajkot |
| 33 | | Gandhidham Branch | Ward No.12-B, Shop No.1,3 & 4, Infinity Towers, Plot No. 329, Gandhidham 370201 | 1.Gandhidham |
| 34 | | Bhavnagar Branch | Opposite Dadasaheb Derasar Kalanala,Bhavnagar Gold Centre, Shop.No.1,2,3 Ground Floor, Bhavnagar-364001 | 1.Bhavnagar |
| 35 | | Bhuj Branch | Opp.Sanjeevani Hospital, Plot No.75,CTS No.1070,Ward No.5, Hospital Road,Bhuj-370001 | 1.Bhuj |
| 36 | Telangana | Hyderabad | Bharatiya Vidya Bhavan, Hyderabad Kendra - 'Kulapati Munshi Sadan', 5-9-1105, Basheerbagh - King Koti Road, Hyderabad - 500 029. | 1.King Koti Road 2. Ameerpet |
| 37 | | M G Road Branch | 2-1-147, Challani Elite, M G Road, Secunderabad, 500 003 | 1.M.G.Road 2. Habsiguda 3.Johnson Grammar |
| 38 | Andhra Pradesh | Vijaywada Branch | Vijaywada, D.No. 39-10-19,Labbipet, Veternary Hospital Road Vijayawada-520010 | 1.Vijaywada |
| 39 | Tamil Nadu | Madipakkam Branch | Plot No. 2, New Door No. 3, Ground Floor, Medavakkam Main Road, Defence Colony Madipakkam, Chennai- 600091 | 1.Madipakkam 2.Vepery |
| 40 | | Anna Nagar Branch | Plot No. 4623, Door No. 223 ' "Y" Block, 2nd Avenue, 6th Main Road, opp Ayyappa Temple Anna Nagar, Chennai - 600040 | 1.Annanagar 2. Coimbatore |

11. Counting of Votes will take place on Thursday, 19th December 2024 at 08.00 AM onwards at Hotel Central Park, 1265, Apte Road, Opp Hotel Ramee Grand, Pune – 411004. The election results will be declared on Monday, 23rd December 2024, after approval of Co-Operative Election Authority, New Delhi.

**Date of Polling: 15th December 2024**
**Time of Polling: 08.00 AM to 04.00 PM**
**Candidates to be elected: 13 (Thirteen - As stated above)**
All members are requested to take note of the above

**Date : 27th November 2024**
**Place : Pune**

**(Sanjay Raut)**
**Asst. Returning Officer**
**Cosmos Co-op. Bank Ltd., &**
**District Deputy Registrar, Pune City.**

**(Dr. Suhas Diwase) (IAS)**
**Pune, Returning Officer**
**Cosmos Co-op. Bank Ltd. &**
**District Collector, Pune**

సూర్య సంపాదకీయం

హైదరాబాద్
శుక్రవారం
29 నవంబర్ 2024





editpage@suryaa.com


ప్రతి ఎనిమిది సంవత్సరాలకు యే రంగంలోనయినా చెప్పుకోదగ్గ మార్పులు వస్తాయనేది అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. దీనికి వ్యవసాయరంగం మినహాయింపు కాదు. వ్యవసాయ ఆధారిత ప్రధానమైన మన దేశంలో సుమారు 77% శాతం ప్రజానీకం వ్యవసాయం, దాని అనుబంధ రంగాల ద్వారానే ఉపాధి పొందుతున్నారు. దేశ స్థూల జాతీయోత్పత్తిలో దాదాపు 17.5 శాతం ఈ రంగం ద్వారా సమకూరుతుంది. రైతన్న అనుకూలించని ప్రకృతి, పంట దిగుబడిలో క్షీణత, ఖరీదైన రసాయన మందులు వాడాల్సిరావడం, నైపుణ్యం ఉన్న ప్రధానమైన వనరుల కొరత, వ్యవసాయ కూలీల సంఖ్య తగ్గడం లాంటి ఎన్నో ఒడిదుడుకులను పంట చేతికొచ్చేవరకు ఎదుర్కొంటున్నాడు. రాను రాను వ్యవసాయంపై అధిక ఖర్చు పెట్టవలసి వస్తుంది. మారుతున్న కాలంతోపాటు, పెరుగుతున్న జనాభాకి సరిపడా ఆహారం పండించాలన్నా, వ్యవసాయంలో పెరుగుతున్న వ్యవసాయ కూలీల కొరతను అధిగమించాలన్నా వ్యవసాయంలో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి. ఈ నూతన సాంకేతికతలో వ్యవసాయ డ్రోన్లు ముందు వరుసలో ఉంటాయనేది కాదనలేని నిజం. మెరుగైన సామర్థ్యంతో కూడిన డ్రోన్‌లు పెద్ద పంటపొలాలను త్వరగా సమర్ధవంతంగా కవర్ చేస్తాయి. తద్వారా రైతులు డేటాను సేకరించడానికి, పంటలను మరింత సమర్ధవంతంగా పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తాయి. మెరుగైన ఖచ్చితత్వం కలిగిన అధిక రిజల్యూషన్ చిత్రాలు, డేటాను క్యాప్చర్ చేస్తాయి. ఇవి సమస్యలను ముందుగానే గుర్తించడంలో సహాయపడుతాయి. వృక్షసంపద లేదా పంట, కలుపు మొక్కలు, అంటువ్యాధులు తెగుళ్ల వల్ల కలిగే పొలాల ప్రాంతాలను అంచనావేస్తాయి. వీటి ఆధారంగా సమస్యలను ఎదుర్కోవడానికి రసాయనాల ఖచ్చితమైన మొత్తాలను వర్తింపజేయడం ద్వారా మొత్తం ఖర్చును తగ్గించవచ్చు. నేల నాణ్యత, తేమ, పోషక స్థాయిలపై డేటాను అందిస్తాయి. పంట ఆరోగ్యంపై డేటాను సేకరించేందుకు, వాతావరణ పరిస్థితులను పర్యవేక్షించడానికి రైతులకు సూచనలను సలహాలను అందించడానికి, కరువులు, వరదలు లేదా వడగళ్ల వానలు వంటి విపరీత వాతావరణ పరిస్థితుల వల్ల పంట నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి. పంట ఎత్తు, దిగుబడిని కొలవడానికి ఖచ్చితమైన అంచనాలను అందించడానికి, వ్యవసాయ సరిహద్దులను మ్యాప్ చేయడానికి, భూమి రికార్డులను డిజిటలైజ్ చేయడంలో వినియోగించవచ్చు. డ్రోన్లో పురుగుమందులు, పోషకాలను నింపడానికి 5 నుంచి 10 కిలోల అధిక సామర్థ్యం కలిగిన మానవరహిత ట్యాంకు ఉంటుంది. సాంప్రదాయక ఎరువుల కంటే పంట ఉత్పాదకతను 8% నుండి 25% పెంచి, పర్యావరణ ప్రభావాన్ని 50% నుండి 70% వరకు తగ్గించే మరింత ప్రభావవంతమైన, పర్యావరణ

## వ్యవసాయంలో "డ్రోన్ల" సాంకేతికత

అనుకూలమైన నానో యూరియా, నానో డిఎపి లను సమర్ధవంతంగా పిచికారీ చేయొచ్చు. డ్రోన్ కేవలం 15 నిమిషాల్లో దాదాపు ఎకరం భూమిలో పురుగుమందును ఏకరీతిగా పిచికారీ చేస్తుంది. ఇది రైతుల సమయాన్ని, డబ్బును ఆదా చేస్తుంది. ఇది పంట ఉత్పత్తిపై పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తుంది. ఏటవాలులు లేదా అధిక వోల్టేజ్ విద్యుత్ లైన్లు వంటి మానవులకు కష్టమైన లేదా ప్రమాదకరమైన ప్రాంతాలను చేరుకొని మానవ ప్రమాదాలను తగ్గిస్తాయి. విత్తనాలు, మొక్కలు ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి, రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చు. రైతులు వారి పంటలను వివరణాత్మకంగా వీక్షించవచ్చు. వీటివలన తెగుళ్లు, వ్యాధులు, పంట నష్టాన్ని గుర్తించి నిరోధించడానికి, పంట నాణ్యత పరిమాణాన్ని మెరుగుపరచవచ్చు. విత్తనాలు నాటడానికి అవసరమైన శ్రమను, సమయాన్ని తగ్గిస్తాయి. ఇది రైతులకు మెరుగైన సామర్థ్యం, మెరుగైన పంట దిగుబడి, తగ్గిన ఖర్చులు, మెరుగైన ఖచ్చితత్వం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. ఎరువులు, పురుగుమందులు వేసేటప్పుడు వాటిని తాకడంవల్ల వచ్చే ఆరోగ్యసమస్యలు, పురుగుల లేదా పాముకాటు వంటి అనేక సమస్యల నుండి కాపాడుతాయి. హరిత సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలతో పాటుగా ఇబ్బందులను నివారణలో రైతులకు సహాయపడతాయి. పంట పొలాల వైమానిక చిత్రాలు వీడియోలను రూపొందించడానికి, వాటిని మార్కెటింగ్ ప్రమోషన్ ప్రయోజనాలను పొందవచ్చు. పొలాల నుంచి కూరగాయలు, పండ్లు, మొదలైన వాటిని మార్కెట్లకు తీసుకెళ్లడానికి కూడా వీటిని ఉపయోగించవచ్చు. తక్కువ నష్టంతో, తక్కువ సమయం వెచ్చించి నేరుగా వీటి ద్వారా మార్కెట్ కు సరఫరా చేయడం వల్ల రైతులకు నష్టాలను తగ్గించి లాభాలను పెంచుతాయి.

**ఉపాధి కల్పన:** వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఉపాధి కల్పించడానికి పుష్కలమైన అవకాశాలను కూడా అందిస్తుంది. వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీకి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చగల డ్రోన్ ఆపరేటర్లు, సర్వీస్ ప్రొవైడర్లు, శిక్షకులు అవసరం కాబట్టి ఇవి గ్రామీణ ప్రాంతంలో యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. డ్రోన్ పరిశ్రమకు మద్దతు, పరిష్కారాలను అందించగల డేటా విశ్లేషకులు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, హార్డ్‌వేర్ తయారీదారులు వంటి పరోక్ష ఉపాధి అవకాశాలను కూడా డ్రోన్‌లు సృష్టించగలవు. మనదేశంలో డ్రోన్ పరిశ్రమ 2030 నాటికి తయారీ సామర్థ్యానికి 5,00,000 మందికి పైగా ఉద్యోగాలను సృష్టిస్తుందని అంచనా. డ్రోన్ సాంకేతికతను స్వీకరించడానికి ఆటంకం కలిగించే కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డ్రోన్ల వాడకం వల్ల మానవ శ్రమ అవసరం తగ్గుతుందని, తమ జీవనోపాధి దెబ్బతింటుందని చాలా మంది కూలీలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా జనాభాలో ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయంలో డ్రోన్లను ప్రవేశపెట్టడానికి ఇది ఒక అవరోధంగా మారవచ్చు. ఈ సవాళ్లను అధిగమించడానికి మరిన్ని ప్రయత్నాలు, చొరవలు అవసరం. డ్రోన్‌లను నిర్వహించడానికి శిక్షణ, నైపుణ్యం అందించాలి. వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగానికి అనుకూలమైన ఎనేబుల్ చేసే పర్యావరణ వ్యవస్థను రూపొందించడం అవసరం. డ్రోన్లు భారతీయ వ్యవసాయాన్ని మార్చడానికి, దేశ ఆహార భద్రత శ్రేయస్సును నిర్ధారించడానికి శక్తివంతమైన సాధనం. అయితే వీటిని ఉపయోగించడంలో కొన్ని సందేహాలను, రైతుల భయాలను పోగొట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :

suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.


# గొప్ప సుపరిపాలకుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ


- బుగ్గన మధుసూదనరెడ్డి
9000369660


■ విశ్వ వ్యాప్తంగా కూడా ఇప్పుడు అందరి నోట మోడీ మాట ■ దేశ కీర్తి,ప్రతిష్ఠలను మరో స్థాయికి తీసుకెళ్లేందుకు అహోరా రాత్రులు శ్రమిస్తున్న ప్రధాని ■ జనం నూటికి నూరు శాతం సంతృప్తి పడేలా ఓ స్ఫూర్తిదాయక పాలన ■ విశ్వ వ్యాప్తంగా జన నీరాజనాలు అందుకుంటున్న ఓ విశిష్ట మార్గదర్శకుడు ■ ఇలాంటి ప్రధాని లభించడం నిజంగా మనం చేసుకున్న సుకృతం

భారతదేశ వ్యాప్తంగానే కాదు విశ్వ వ్యాప్తంగా కూడా ఇప్పుడు అందరి నోట ఒకటే మాట అదే మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీజీ నాయకత్వ ప్రతిభ గురించి.ఎందుకంటే మన భారతదేశ రక్షణ విషయంలో గాని,శత్రుదేశాల భరతం పట్టే విషయంలో గాని,భారతదేశ ప్రజానీకానికి అవినీతి రహిత పాలన అందించేందుకు తీవ్ర కృషి సల్పడం విషయంలో గాని,శాస్త్ర,సాంకేతిక,విద్య,వైద్య,ఆర్థిక రంగాలలో భారతదేశం ఉజ్వలంగా, సమున్నతంగా ఎదిగేందుకు తన వంతు తోడ్పాటు అందించడంలో గాని తన వంతు పాత్రను అత్యంత సమర్థవంతంగా,శక్తివంతంగా పోషిస్తూ భారతదేశ ప్రజానీకం మన్ననలను, ఆదరాభిమానాలను విశేషంగా పొందుతూ భారత దేశ కీర్తి,ప్రతిష్ఠలను మరో స్థాయికి తీసుకెళ్లేందుకు అహోరా రాత్రులు శ్రమిస్తున్న మన సుపరిపాలకుడు నరేంద్ర మోదీజీ నాయకత్వాన్ని ఎల్లవేళలా బలపరచాల్సిన గురుతర భాధ్యత మనందరిపై వుంది.ఎందుకంటే మన నరేంద్ర మోదీ గారికి మన భారతదేశం పై వున్న దేశభక్తి,అలనాటి మన స్వాతంత్ర్య సమరయోధుల పట్ల ఆయన చూపే గౌరవ మర్యాదలు,దేశ వ్యాప్తంగా కూడా కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు తన పాలన పట్ల నూటికి నూరు శాతం సంతృప్తి పడేలా ఓ స్ఫూర్తిదాయక, ఆదర్శ పాలనను మన భారతదేశ ప్రజానీకానికి అందించడంలో ఆయనకు ఆయనే సాటి అనడంలో ఎలాంటి సందేహం లేదు.అంతేకాదు భారతదేశం,భారతదేశంలోని ప్రజలపై ఈగ కూడా వాలకుండా మన ప్రాణాలకు వారి ప్రాణాలు అడ్డుపెట్టి మరీ రాత్రనక, పగలనక, ఎండనక, వాననక మన దేశ సరిహద్దుల్లో నిత్యం,నిరంతరం పహారా కాసే మన వీర జవాన్ల సంక్షేమం పట్ల,వారి యోగ క్షేమాల



విషయంలో ఎనలేని ప్రత్యేక శ్రద్ధాసక్తులు కనబరుస్తూ వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ,వారిలో ఎనలేని ధైర్య, సాహసాలు ఇనుమడింపజేస్తూ వారికి సరిఅయిన మార్గదర్శకం వహిస్తూ ఒక మంచి బలమైన నాయకుడిగా కేవలం భారతదేశ వ్యాప్తంగానే కాకుండా, విశ్వ వ్యాప్తంగా కూడా కోట్లాది మంది ప్రజల చేత నీరాజనాలు అందుకుంటున్న ఓ విశిష్ట,మహోన్నత అరుదైన నాయకుడు మన ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీజీ గారు.

ఏదిఏమైన గతంలో ఎన్నడూ లేని విధంగా మన భారత ప్రధాని నరేంద్ర మోదీజీ నాయకత్వంలో మన భారతదేశం అన్ని రంగాలలో శర వేగంగా మున్ముందుకు దూసుకుపోతూ చైనా, రష్యా,అమెరికా,బ్రిటన్,జపాన్ వంటి దేశాలకు దీటుగా,పోటి పడుతూ ప్రపంచ పటంపై తనదైన ప్రాధాన్యతను చాలా గొప్పగా చాటుకుంటున్న తీరుతెన్నులు నభూతో న భవిష్యత్ అని నిస్సందేహంగా చెప్పవచ్చు.ఏమైనా తమ అబ్బా సొత్తుగా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని అందినంత దోచుకుంటూ కేవలం తన కుటుంబం అత్యంత విలాసవంతమైన జీవితం గడిపితే చాలు ప్రజలు ఎలాపోతే నాకేంటి అని తమ బొక్కసాలు నింపుకునే పక్కా స్వార్థపూరితమైన రాజకీయ నాయకులు వున్న నేటి కాలంలో మన ప్రధాని నరేంద్ర మోదీజీ వంటి నిబద్ధత,నీతి,నిజాయితీ మెండుగా వున్న అవినీతి రహిత నాయకుడు మన యావత్ భారతదేశ ప్రజానీకానికి లభించడం నిజంగా మనం చేసుకున్న పూర్వజన్మ సుకృతంగా భావించవచ్చు.ఇలాగే మన యావత్తు ప్రపంచమే మెచ్చే ఒక గొప్ప నాయకుడు, సుపరిపాలకుడు అయిన మన నరేంద్ర మోదీజీ నాయకత్వం లోని ఎన్. డి. ఏ ప్రభుత్వం మరొమారు అంటే రాబోయే 2029 లోక్ సభ ఎలక్షన్స్ లో సైతం దేశ వ్యాప్తంగా ఓటరు మహాశయుల మెప్పు పొంది,వారి ఆశీర్వాదం తో మరొమారు విజయఢంకా మ్రోగించి మళ్ళీ మరోసారి సైతం మన నరేంద్ర మోదీజీ గారే ప్రధానమంత్రి పదవి చేపట్టాలని ఆశేష భారతదేశ ప్రజానీకం యొక్క బలీయమైన ఆకాంక్ష, ప్రగాఢ విశ్వాసం.ఇక నరేంద్ర మోదీజీ నాయకత్వానికి మరొమారు పట్టం కట్టే గురుతర భాద్యత మాత్రం మన భుజస్కందాలపైనే ఆధారపడి వుంది అనే మాట సత్యదూరం కాదు.జైహింద్!బోలో భారతమాతాకీ జై!మేరా భారత్ మహాన్!

# అడ్డూ అదుపూ లేకుండా 'డిజిటల్ అరెస్ట్' దోపిడీ


యేచన్ చంద్ర శేఖర్
8885050822


■ పోలీస్, ఆదాయపు పన్ను, సీబీఐ, కస్టమ్స్ అధికారులుగా నకిలీల అవతారం ■ ఫోన్ కాల్స్తో మొబైల్ వినియోగదారులను బెదిరిస్తున్నవైనం ■ డిజిటల్ అరెస్ట్" మోసాల కారణంగా నష్టం దాదాపు రూ. 120.3 కోట్లు ■ బ్యాంకుల ద్వారా ఖాతాదారులకు అవగాహన కల్పించాలి

ఈ మధ్యకాలంలో 'డిజిటల్ అరెస్ట్' పేరుతో కొత్తరకం ఆన్లైన్ మోసాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. వినూత్నమైన విధానాలతో పేట్రోగిపోతున్న సైబర్ నేరగాళ్ళు యధేచ్ఛగా ప్రజలను అమాయకులను చేసి అధిక మొత్తంలో డబ్బులు కొల్లగొడుతున్నారు. 2024 ప్రథమార్థం లోనే తెలంగాణలో సైబర్ నేరగాళ్ళు రూ.898.01 కోట్లు దోచుకోగా 58,654 కేసులు నమోదయ్యాయి. సైబర్ నేరగాళ్ల బారిన పడి తెలంగాణలో ప్రతి రోజు పౌరులు రూ.4 నుండి 5 కోట్ల వరకు పోగొట్టుకుంటున్నారంటే పరిస్థితి తీవ్రతను మనం అర్థం చేసుకోవచ్చు. 96 శాతం సైబర్ నేరాలు మోసపూరిత లింక్లపై క్లిక్ చేయడం లేదా సున్నితమైన సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవడం వంటి మానవ తప్పిదాల వల్ల సంభవిస్తుంటాయి. తెలంగాణలో మే 1, 2023 నుండి ఆగస్టు 7, 2024 వరకు 1,37,253 ఫిర్యాదులు నమోదు కాగా కేవలం 1,369 మంది నిందితులను మాత్రమే పోలీసులు అరెస్టు చేయగలిగారు. ప్రభుత్వ సమాచారం ప్రకారం, 2024 మొదటి త్రైమా సికంలో భారతీయులు "డిజిటల్ అరెస్ట్" మోసాల కారణంగా దాదాపు రూ. 120.3 కోట్లు కోల్పోయారు. ఈ అంశాన్ని ఉటంకిస్తూ, అప్రమ త్తంగా ఉండాలంటూ అక్టోబర్ 27న ప్రసారమైన తన నెలవారీ రేడియో ప్రసంగం "మన్ కీ బాత్"లో ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలను హెచ్చరించారు.

"డిజిటల్ అరెస్ట్" మోసాలలో సాధారణంగా సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్ లేదా ఈమెయిల్స్ ద్వారా తమను తాము ప్రభుత్వ చట్టాలను అమలుపరచే పోలీస్, ఆదాయపు పన్ను, సీబీఐ, కస్టమ్స్ లేదా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులుగా తాము ముందుగానే ఎంచుకున్న వ్యక్తులకు ఫోన్ చేసి నేరాలకు పాల్పడుతుంటారు. తాము నిజమైన అధికారులమని నమ్మించడానికి వారు నకిలీ ఐడీ కార్డులు, యూనిఫారం ధరించడమే కాకుండా కృత్రిమ కార్యాలయ వాతావరణం కూడా సృష్టించి కల్పిత పత్రాలను ప్రదర్శించడం ద్వారా భ్రమింపచేస్తారు. ఈ తరహా నేరాలలో ముందుగా సంబంధిత వ్యక్తికి సాధారణ ఎస్ఎంఎస్, ఈమెయిల్ లేదా వాట్సాప్ ద్వారా వారి పేరు లేదా ఫోన్ నంబర్ అశ్లీలత, మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా మనీలాండరింగ్ వంటి నేర కార్యకలాపాలతో అనుసంధానించబడిందని సందేశం అందుతుంది. తరువాత వాయిస్ లేదా వీడియో కాల్ ద్వారా బాధితులను సంప్రదించి ఈ నేరానికి పాల్పడినందుకు గాను మీపై కేసు బుక్ చేశాం అని చెప్తారు. కొన్ని సందర్భాల్లో, సదరు వ్యక్తి నేరంలో పాల్గొన్నట్లు తమ వద్ద పూర్తి సాక్ష్యాధారాలు ఉన్నాయని వారి బంధువులు లేదా స్నేహితులకు తెలిపి ఇంట్లోనే ఒక దగ్గర కూర్చోండి, ఎటూ కదలొద్దు, ఎవరికీ ఫోన్ చేయొద్దు అంటూ ఆదేశిస్తారు. కేసు నుండి తప్పించడానికి అత్యవసరంగా నిర్దేశిత నంబర్కు కాల్ చేయమని సూచిస్తారు. ఈ వ్యవహారం అంతా కూడా బాధితులను తీవ్రమైన చట్టపరమైన పరిణామాలకు భయపడేలా మానసికంగా భయభ్రాంతులకు గురిచేసి వారు తక్షణం నేరగాళ్ళ సూచనలు తూచా తప్పకుండా పాటించేలా చేస్తుంది. మానసికంగా వారి ఆధీనంలోకి రాగానే తాము ఆదేశించిన విధంగా డబ్బు చెల్లించమని నేరగాళ్ళు ఒత్తిడి చేయడంతో అరెస్ట్ మరియు పరువు నష్టం భయంతో బాధితులు వారి సూచనల ప్రకారం డబ్బు చెల్లించి మోసపోతారు. అయితే, ఇలాంటి అనుమానాస్పద ఎస్ఎంఎస్, ఈమెయిల్ లేదా వాట్సాప్ సందేశాలు వచ్చిన సందర్భాలలో ప్రజలు అనవసరంగా మానసిక వత్తిడికి గురికాకుండా కాస్త నిదానంగా ఉండేందుకు ప్రయత్నించాలి. ముఖ్యంగా భారతదేశంలో అమలులో ఉన్న ఏ చట్టాలలో కూడా "డిజిటల్ అరెస్ట్" అన్నది లేదు అని అలాగే మన దేశంలోని ఏ చట్టబద్ధ దర్యాప్తు సంస్థ కూడా నిందితులను ఫోన్ లేదా వీడియో కాల్స్ ద్వారా విచారణ చేపట్టదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. అలాంటి సందర్భాలలో వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్ లో లేదా సైబర్



పోలీస్ స్టేషన్ లో లేదా నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కు ఫోన్ చేసి సమాచారం అందించడం లేదా వారి అధికారిక వెబ్ సైట్ https://cybercrime.gov.in/webform/Crime_NodalGrivanceList.aspxలో ఫిర్యాదు నమోదు చేయవచ్చు. అంతే కాకుండా ప్రత్యేకించి ఆన్లైన్ మోసాలను అరికట్టడానికి ఏర్పాటు చేసిన https://sancharsaathi.gov.in అనే వెబ్ సైట్ లో "రిపోర్ట్ సస్పెక్టెడ్ ఫ్రాడ్ కమ్యూనికేషన్" (చక్షు) లింక్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ లేదా బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన వ్యక్తిగత వివరాలను ఎట్టి పరిస్థితులలోను అగంతకులకు అందించకూడదు. సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా ఉండాలంటే, బ్యాంక్ ఖాతాల పాస్ వర్డ్ లను తరచూ మారుస్తూ ఉండడం శ్రేయస్కరమని ఆర్థికరంగ నిపుణుల సూచన.

**ఇబ్బడిముబ్బడిగా సైబర్ నేరాలు:** ఇప్పటి వరకు సైబర్ నేరగాళ్ళు యూపీఐ స్కామ్, క్రెడిట్ కార్డ్ స్కామ్, ఓటీపి స్కామ్, జాబ్ స్కామ్, కొరియర్ డెలివరీ స్కామ్ లతో జనాలను బురిడీ కొట్టిస్తుండగా ఇటీవల "డిజిటల్ అరెస్ట్"కు తెరలేపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన ఒక నివేదికలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా రూ.30 వేల కోట్ల డిజిటల్ మోసాలు జరిగినట్లు మరియు జూన్ 1, 2014 నుండి మార్చి 31, 2023 వరకు భారతీయ బ్యాంకులు దాదాపు 65,017 డిజిటల్ మోసాలను గుర్తించాయని పేర్కొంది. గత దశాబ్ద కాలంలో భారతదేశంలో ముఖ్యంగా ఆన్లైన్ లావాదేవీల పెరుగుదలతో డిజిటల్ మోసాలు గణనీయంగా పెరుగుతున్న విషయాన్ని ఈ సమాచారం ధృవపరుస్తోంది. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ 4సి) ద్వారా కేంద్ర స్థాయిలో సైబర్ నేరాలను పర్యవేక్షిస్తున్న హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం, ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలలో సింహభాగం "డిజిటల్ అరెస్టులు" ఉంటున్నాయి. ఆగ్నేయాసియాలోని మయన్మార్, లావోస్ మరియు కంబోడియా దేశాలకు చెందిన నేరగాళ్ళు ఈ మోసాలకు అధికంగా పాల్పడుతున్నారు. ఈ సంస్థ విశ్లేషణ ప్రకారం ఈ సంవత్సరం జనవరి నుండి ఏప్రిల్ వరకు జరిగిన మొత్తం మోసాలలో 46 శాతం కేసులలో ఈ మూడు దేశాలకు చెందిన నేరగాళ్ళు బాధితుల నుండి రూ. 1,776 కోట్లు కొల్లగొట్టారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్ సి ఆర్ పి) సమాచారం ప్రకారం 2024 జనవరి 1 నుంచి ఏప్రిల్ 30 మధ్య కాలంలో 7.4 లక్షల ఫిర్యాదులు అందగా, 2023లో మొత్తం 15.56 లక్షలు, 2022లో మొత్తం 9.66 లక్షలు మరియు 2021లో 4.52 లక్షల ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఐ4సీ) రాజేష్ కుమార్ జనవరి నుండి ఏప్రిల్ వరకు నమోదైన కేసుల వివరాలను మే 2024 విడుదల చేస్తూ సైబర్ నేరగాళ్ళు డిజిటల్ అరెస్ట్, ట్రేడింగ్ స్కామ్, ఇన్వెస్ట్మెంట్ స్కామ్ (టాస్క్ బేస్డ్) మరియు రొమాన్స్/డేటింగ్ స్కామ్ అనే నాలుగు రకాల మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. డిజిటల్ అరెస్టులో బాధితులు రూ.120.30 కోట్లు, ట్రేడింగ్ స్కామ్లో రూ.1,420.48 కోట్లు, ఇన్వెస్ట్మెంట్ స్కామ్లో రూ.222.58 కోట్లు, రొమాన్స్/డేటింగ్ స్కామ్లో రూ.13.23 కోట్లు కోల్పోయారు.

**పోయిన డబ్బు వాపసు: :** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా నిర్వహించబడే పూర్తి ఫంక్షనల్ హెల్ప్లైన్ 1930తో సైబర్ క్రైమ్ కేసులలో వాపసు ప్రక్రియను దేశంలోనే ప్రారంభించిన మొదటి రాష్ట్రం తెలంగాణ కాగా మరికొన్ని రాష్ట్రాలు కూడా ఇదే బాట పట్టాయి. పరిష్కారం కోసం లోక్ అదాలత్ లో అర్జీ దాఖలు అవ్వని కేసులలో కూడా బాధితులు 'గోల్డెన్ అవర్ రూల్'ని అనుసరిస్తే, (మోసం జరిగిన వెంటనే కీలకమైన సమయంలో తగు విధంగా స్పందిస్తే), కోల్పోయిన మొత్తాన్ని తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని బ్యూరో డైరెక్టర్ శిఖా గోయెల్ తెలిపారు. సైబర్ మోసానికి గురైన బాధితులు స్థానిక సైబర్ సెక్యూరిటీ బ్యూరో సహాయంతో లోక్ అదాలత్ (ప్రజల కోర్టు)లో కేసు దాఖలు చేయడం ద్వారా దొంగిలించబడిన డబ్బును తిరిగి పొందవచ్చు. సెక్యూరిటీ బ్యూరో, మోసపూరిత లావాదేవీలను స్తంభింప చేసి నిధులను తిరిగి పొందడానికి బాధితుడి తరపున బ్యాంకులతో సమన్వయం చేస్తుంది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అత్యధిక కేసులలో లోక్ అదాలత్ల ద్వారా సైబర్క్రైమ్ బాధితులకు గణనీయమైన మొత్తంలో డబ్బు వాపసు చేయించింది. అయితే నేరం జరిగిన వెంటనే వీలైనంత త్వరగా బాధితులు పోలీసులకు సమాచారం అందిస్తే బ్యాంకులు మోసపూరిత లావాదేవీలకు సంబంధించిన సొత్తును స్తంభింపచేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సాధారణ న్యాయస్థానాల కంటే లోక్ అదాలత్ ద్వారా సైబర్ నేరాలు త్వరితగతిన పరిష్కారమవుతాయి.

సాధారణంగా సైబర్ నేరాలలో బ్యాంకు నుండి ఆర్టీజీఎస్ ద్వారా డబ్బు బదిలీ చేయబడుతుంది. సైబర్ నేరగాళ్ళు అవలంబించే పద్ధతులను నిశితంగా అధ్యయనం చేసిన తరువాత సైబర్ క్రైమ్ సెక్యూరిటీ అధికారులు ఒక ప్రశ్నావళిని రూపొందించి బ్యాంకులకు అందచేసారు. ఆ ప్రశ్నావళిని ఖాతాదారులందరికీ స్పష్టంగా కనిపించే విధంగా ఏర్పాటు చేసి అది చదవమని వారికి సూచించాలి. అంతేకాదు ఏ ఖాతాదారైనా తమ పొదుపు ఖాతా నుండి ఇతర రాష్ట్రం లోని కరెంట్ ఖాతాకు రెండు లక్షలకు మించి సొమ్మును బదిలీ చేయాలని వచ్చిన సందర్భంలో, సొమ్ము బదిలీకి కారణం తెలుసుకుంటూనే వారి ముఖకవళికలను పరిశీలించాలి. వారి సమాధానం ఏమాత్రం అనుమానాస్పదంగా అనిపించినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు కానీ సైబర్ పోలీసులకు కానీ సమాచారం అందించాలి. ఈ విషయంలో బ్యాంకు సిబ్బంది, అధికారులతో పాటు అటెండర్ మరియు వాచ్ మెన్ కూడా బాధ్యతాయుతంగా ఉంటూ బ్యాంకుకు వచ్చి వెళ్ళే వ్యక్తులను గమనిస్తూ ఉండాలి.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు: :** దేశవ్యాప్తంగా నగదు లావాదేవీలు తగ్గి డిజిటల్ లావాదేవీలు పుంజుకుంటున్న సమయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చిన్న ఏమరపాటు కూడా భారీ నష్టం కలుగచేసే అవకాశం ఉందని గుర్తుంచుకోవాలి. బ్యాంకు ఖాతాలకు సంబంధించిన పాస్ వర్డ్ లు సాధ్యమైనంత పకడ్బందీగా తమకు మాత్రమే గుర్తుండేలా, ఇతరులు సులభంగా పసిగట్టలేని విధంగా చూసుకోవడంతో పాటు తరచూ మార్చుకోవాలి. డెబిట్/క్రెడిట్/ఏటిఎం కార్డ్ నంబర్, కార్డు వెనుక ఉండే సివివి నంబర్, ఓటీపీ లాంటి వివరాలు అగంతకులతోనే కాదు బ్యాంకు సిబ్బందితో కూడా పంచుకోకూడదు.

# ప్రాణాంతకముగా మారుతున్న ప్లాస్టిక్ వాడకం

ఈరోజుల్లో మానవుని దినచర్య ప్లాస్టిక్ వాడకంతోనే మొదలవుతున్నది కిరాణా సామాగ్రి ప్యాకేజింగ్ నుండి మన వంటశాలలలో నిల్వ చేసే కంటైనర్ల వరకు, ప్లాస్టిక్ ప్రతిచోటా ఉంటున్నది అయితే, ఇది మనకు సౌకర్యవంతంగా ఉంటున్న పర్యావరణానికి భూమిపై ఉన్న అన్ని జీవరాసులకు పెనుముప్పుగా సంభవిస్తున్నదిమైక్రోప్లాస్టిక్లు ఇప్పుడు మన ఆహారం నీరు పీల్చే గాలిలో కూడా వ్యాపించాయని వివిధ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి ప్లాస్టిక్ ఉత్పత్తులను నిరుపయోగంగా ఉంచినప్పుడు అవి చిన్న కణాలుగా విచ్ఛిన్నం మవుతున్నవి చివరికి మైక్రోప్లాస్టిక్లుగా మారతాయి ఇవి శతాబ్దాలపాటు పర్యావరణంలో కొనసాగుతాయి టాక్సిక్స్ లింక్ యొక్క ఇటీవలి నివేదిక ఉప్పు మరియు చక్కెర వంటి రోజువారీ ఆహార పదార్థాలలో మైక్రోప్లాస్టిక్ కాలుష్యం యొక్క పరిధిని వెలుగులోకి తెచ్చింది అయోడైజ్డ్ ఉప్పులో అత్యధిక కాలుష్యం కనుగొనబడింది సముద్రపు ఆహారం పండ్లు కూరగాయలు ధాన్యాలు మరియు తాగునీటిలో కూడా మైక్రోప్లాస్టిక్ కణాలను అధ్యయనాలు కనుగొన్నాయిమానవ ఆరోగ్యంపై మైక్రోప్లాస్టిక్ల ప్రభావం అనేది ఇప్పటికీ ప్రారంభ దశలోనే ఉన్న అధ్యయన రంగం అయితే ప్రాథమిక పరిశోధనలు చాలా లోతుగా ఉన్నాయి మెక్సికో విశ్వవిద్యాలయం నిర్వహించిన పరిశోధనలో మెదడుతో సహా మానవ అవయవాలలో మైక్రోప్లాస్టిక్లు పేరుకుపోతాయని వెల్లడించింది సగటు మానవ మెదడు బరువు ప్రకారం 0.5% ప్లాస్టిక్ను కలిగి ఉంటుందని అధ్యయనం కనుగొన్నది అటువంటి కాలుష్యం యొక్క ఆరోగ్య చిక్కులు విస్తారమైనవి మరియు ఇప్పటికీ పెద్దగా తెలియవు అయినప్పటికీ మైక్రోప్లాస్టిక్లు తాపజనక ప్రతిస్పందనలను ప్రేరేపించగలవని సెల్యులార్ ప్రక్రియలలో జోక్యం చేసుకోవచ్చని హార్మోన్ నియంత్రణకు అంతరాయం కలిగిస్తుందని రోగనిరోధక పనితీరును బలహీనపరుస్తుందని మరియు క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా పెంచుతుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి మైక్రోప్లాస్టిక్లు మానవ శరీరంలోకి ప్రవేశించే ప్రాథమిక మార్గాలలో ఒకటి తీసుకోవడం ఉత్పత్తి ప్రాసెసింగ్ ప్యాకేజింగ్ లేదా రవాణా సమయంలో మైక్రోప్లాస్టిక్లతో కలుషితమైన ఆహారాన్ని మనం తినేటప్పుడు ఇది సంభవించవచ్చు మన ఆహారంలో మైక్రోప్లాస్టిక్లు విస్తృతంగా ఉండేందుకు ఆహార పరిశ్రమ బాధ్యత వహిస్తుంది ఆహార ప్రాసెసింగ్ మరియు రవాణా సమయంలో సరిపోని భద్రతా చర్యలతో కలిపి ప్లాస్టిక్ ప్యాకేజింగ్పై అధికంగా ఆధారపడటం మైక్రోప్లాస్టిక్లు ఆహార సరఫరాను విస్తరించడానికి అనుకూలిస్తున్నాయిఈ సమస్యను పరిష్కరించడానికి ఆహార పరిశ్రమ తక్షణ చర్యలు తీసుకోవడం అత్యవసరం మైక్రోప్లాస్టిక్ కాలుష్యానికి దోహదపడని ప్రత్యామ్నాయ ప్యాకేజింగ్ మెటీరియల్లలో పెట్టుబడి పెట్టడంతోపాటు ప్రాసెసింగ్ లేదా రవాణా సమయంలో ఆహార ఉత్పత్తులు కలుషితం కాకుండా ఉండేలా కఠినమైన నాణ్యత నియంత్రణ చర్యలనుచేపట్టాలి ఆహార కంపెనీల నుండి మరింత పారదర్శకత మరియు జవాబుదారీతనం డిమాండ్ చేయడం మరియు స్థిరమైన మరియు సురక్షితమైన ప్యాకేజింగ్ను ఉపయోగించే ఉత్పత్తులను ఎంచుకోవడం ద్వారా వినియోగదారులు కూడా ప్రధాన పాత్ర నిర్వహించాలి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మైక్రోప్లాస్టిక్ కాలుష్యం మరియు మానవ ఆరోగ్యంపై దాని ప్రభావాన్ని అంచనా వేయడానికి సమగ్ర అధ్యయనాన్ని ప్రారంభించింది దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పరిశోధనా సంస్థలతో సహకారంతో కూడిన ఈ అధ్యయనం సమస్య యొక్క పూర్తి పరిధిని అర్థం చేసుకోవడానికి మరియు దానిని తగ్గించడానికి వ్యూహాలను అభివృద్ధి చేయడానికి కీలకమైన దశ అయితే పాలసీ స్థాయిలో మరిన్ని చేయాల్సి ఉంటుంది ఇందులో ఆహార పరిశ్రమలో ప్లాస్టిక్ల వాడకంపై కఠినమైన నిబంధనలు అట్లాగే బయోడిగ్రేడబుల్ మరియు కంపోస్ట్ చేసే ప్రత్యామ్నాయాల వినియోగాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలు ఉన్నాయి మైక్రోప్లాస్టిక్ల వల్ల కలిగే నష్టాల గురించి వినియోగదారులకు అవగాహన కల్పించడానికి మరియు మరింత స్థిరమైన వినియోగ పద్ధతులను ప్రోత్సహించడానికి ప్రజలకు అవగాహన కల్పించే ప్రచార కార్యక్రమాలలో ప్రభుత్వం పెట్టుబడి పెట్టాలి.


దండంరాజు రాంచందర్ రావు 9849592958

# భారత్‌కు చిక్కిన లష్కరే ఉగ్రవాది

డిల్లీ: పాక్ కేంద్రంగా సాగుతున్న ఉగ్ర ముఠా లష్కరే తోయిబాకు చెందిన ఓ వాంటెడ్ ఉగ్రవాది ఎట్టకేలకు భారత్‌కు చిక్కాడు. దేశంలో ఉగ్రకార్యకలాపాలకు పాల్పడి పరారైన అతడిని రువాండాలో గుర్తించారు. ఇంటర్‌పోల్ సహకారంతో తాజాగా అతడిని సీబీఐ, జాతీయ దర్యాప్తు సంస్థ దేశానికి రప్పించాయి. ఈ మేరకు సంబంధిత అధికారులు గురువారం వెల్లడించారు. లష్కరే ముఠాకు చెందిన సల్మాన్ రెహ్మాన్ ఖాన్ కర్ణాటక రాజధాని బెంగళూరులో పలు ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడ్డాడు. బెంగళూరు జైళ్లపై జరిగిన ఉగ్రదాడులకు ఆయుధాలు, పేలుడు పదార్థాలను సరఫరా చేసినట్లు అతడిపై అభియోగాలున్నాయి. ఈ కేసులో ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది. నిందితుడు దేశం విడిచి పారిపోయినట్లు గుర్తించిన జాతీయ దర్యాప్తు సంస్థ, సీబీఐ ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించారు. దీంతో ఈ ఏడాది ఆగస్టు 2న అతడిపై రెడ్‌కార్నర్ నోటీసు జారీ చేసింది. ఈ క్రమంలోనే నవంబరు 27న అతడు రువాండాలోని కిగాలీ ప్రాంతంలో అరెస్టు అయ్యాడు. అనంతరం అతడిని భారత్‌కు అప్పగించారు. నిందితుడిని గురువారం దేశానికి రప్పించగా.. ఎన్ఐఏ కస్టడీలోకి తీసుకున్నట్లు అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు.



# ప్రధాని మోడీని హత్య చేస్తాం

● ప్లాన్ చేశామంటూ బెదిరింపు ఫోన్ కాల్..! ● ముంబయి ట్రాఫిక్ పోలీసులకు అందిన సమాచారం ● ఓ ఆయుధాన్ని సైతం సిద్ధం చేసుకున్నట్లు తెలిపిన మహిళ ● నిందితురాలి నుంచి వచ్చిన ఫోన్ కాల్‌ను ట్రేస్ చేస్తున్న పోలీసులు



ముంబయి: దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో బెదిరింపు కాల్స్ విపరీతంగా పెరిగిపోయాయి. చంపేస్తామంటూ పొలిటీషియన్స్, సినీ ప్రముఖులకు ఫోన్లు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇటీవలే బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్‌కు ఈ బెదిరింపు కాల్స్ కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈసారి ఏకంగా భారత ప్రధాని నరేంద్రమోడీకి బెదిరింపు కాల్స్ రావడం కలకలం రేపుతోంది. ముంబయి ట్రాఫిక్ పోలీసులకు వరుస ఫోన్ కాల్స్ రావడం తీవ్ర కలకలం రేపుతోంది. తాజాగా గురువారం మరో కాల్ బెదిరింపులకు పాల్పడటంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. ముంబయి లోని అంబోలి ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు వచ్చిన ఫోన్ కాల్ ఒక మహిళ ఫోన్ చేసినట్లు ముంబై పోలీసులు గుర్తించారు. గురువారం ఉదయం ఓ బెదిరింపు కాల్ లో ప్రధాని నరేంద్ర మోదీ ని హత్య చేసేందుకు ప్లాన్ చేసినట్లు ఓ మహిళ బెదిరించారు. అందుకు ఓ ఆయుధాన్ని సైతం సిద్ధం చేసుకున్నట్లు చెప్పడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. నిందితురాలి నుంచి వచ్చిన ఫోన్ కాల్‌ను ట్రేస్ చే సారు. ఆ మహిళ ఎవరు అన్న కోణంలో పోలీసులు ఆరా తీశారు. చివరకు ఓ మహిళను అదుపులోకి తీసుకున్నారు. 34 ఏళ్ల మహిళ ఈ బెదిరింపులకు పాల్పడిందని సదరు మహిళపై గతంలో ఏం కేసులు లేవని, అయితే సదరు మహిళ మానసిక అనారోగ్యంతో బాధపడుతుండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.. గత ఏడాది జులైలో కూడా ముంబై పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఇలాంటి బెదిరింపు కాల్ చేశారు. అందులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను చంపేస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే ముంబై పోలీస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి ముంబై పోలీస్ కంట్రోల్ రూమ్‌లోని ల్యాండ్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి ప్రధాని మోదీని.. యూపీ సీఎంను చంపేస్తానని బెదిరించాడు. ఇక ఆ బెదిరింపు కాల్ చేసిన వ్యక్తి దేశంలో 26/11 తరహా దాడి చేస్తామని బెదిరించాడు. కాగా.. ఇటీవల బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను బెదిరిస్తూ ముంబయి ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు వరుసగా బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే.

# వక్ఫ్ బిల్లు పార్లమెంటరీ కమిటీ పదవి కాలం పొడగింపు

● వచ్చే ఏడాది బడ్జెట్ సమావేశాల చివరి రోజు వరకు గడువు



న్యూఢిల్లీ : వక్ఫ్ (సవరణ) బిల్లుపై జాయంత్ పార్లమెంటరీ కమిటీ పదవీ కాలాన్ని వచ్చే ఏడాది పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల చివరిరోజు వరకు పొడగిస్తూ లోక్‌సభలో గురువారం తీర్మానాన్ని ఆమోదించారు. కమిటీ చైర్మన్, బీజేపీ నేత జగదాంబిక పాల్ లోక్‌భలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మూజువాణి ఓటుతో దీనిని ఆమోదించారు. గత వర్షకాల సమావేశాల్లో వక్ఫ్ బిల్లుని కేంద్రం తీసుకువచ్చింది. అయితే, ఈ బిల్లుపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో రాజ్యసభ, లోక్‌సభలోని అధికార, విపక్ష ఎంపీలతో కలిపి జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)ని ఏర్పాటు చేశారు. అయితే, ఈ శీతాకాల సమావేశాల్లోనే కమిటీ తన నివేదికను పార్లమెంట్‌కి సమర్పించాల్సి ఉంది. ప్రతిపక్షాలతో పాటు పలువురు బీజేపీ ఎంపీలు కమిటీ కాల పరిమితిని పొడగించాలని కోరారు. నిజానికి శీతాకాల సమావేశాల్లో మొదటి వారం చివరి శుక్రవారం తన నివేదికను సమర్పించాల్సి ఉంది. ప్రస్తుత వక్ఫ్ చట్టంలో బిల్లు ప్రతిపాదించిన సవరణలు ముస్లింల మతపరమైన హక్కులను ఉల్లంఘిసున్నాయని ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. ఈ సవరణల వల్ల వక్ఫ్ బోర్డుల పనితీరులో పారదర్శకత వస్తుందని, వాటికి జవాబుదారీతనం ఉంటుందని అధికార బీజేపీ పేర్కొంది.

# లోక్ సభ ఎంపీగా ప్రియాంక గాంధీ ప్రమాణ స్వీకారం

● వయనాడ్ ఎంపీగా రాజ్యాంగ ప్రతిని చేతపట్టుకుని ప్రమాణం

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ తొలిసారి లోక్‌సభలో అడుగుపెట్టారు. ఇటీవల కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న ఆమె.. గురువారం ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. సోదరుడు, ఎంపీ రాహుల్ గాంధీ, ఇతర నేతలు వెంట రాగా.. కేరళ సంప్రదాయాన్ని ప్రతిబింబించే 'కసావు' చీర ధరించి ప్రియాంక సభకు వచ్చారు. నేడు లోక్‌సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ ఓం బిర్లా కొత్తగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. రాజ్యాంగ ప్రతిని చేతబూని ఆమె ఈ ప్రక్రియను పూర్తిచేశారు. ప్రత్యక్ష ఎన్నికల్లో అరంగేట్రం చేసిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ .. తొలి అడుగులోనే భారీ విజయాన్ని నమోదు చేశారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థిపై 4,10,931 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో ఇదే స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన (3.64 లక్షలు) మెజార్టీని ఆమె అధిగమించారు. ఎంపీ హోదాలో మొదటిసారి లోక్‌సభలోకి అడుగుపెట్టారు. వయనాడ్‌లో విజయంతో.. నెహ్రూ-గాంధీ కుటుంబంలో దక్షిణాది నుంచి ప్రాతినిధ్యం వహించిన మూడో వ్యక్తిగా ప్రియాంక గుర్తింపు పొందారు. ఇదివరకు ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ దక్షిణాది నుంచి ప్రాతినిధ్యం వహించారు. సోనియా గాంధీ కూడా కర్ణాటకలోని బళ్లారి నుంచి పోటీ చేసి విజయం సాధించినప్పటికీ.. అమేఠీలోనూ గెలిచిన ఆమె ఆ తర్వాత దాన్ని వదులుకున్నారు. ఇక, ప్రియాంక రాకతో ఇప్పుడు ఒకేసారి ముగ్గురు నెహ్రూ-గాంధీ కుటుంబ సభ్యులు పార్లమెంటు ఎంపీలుగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం సోనియా గాంధీ రాజ్యసభ సభ్యురాలిగా ఉన్నారు. రాహుల్ రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభ సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా ప్రియాంక తో పాటు నాందేడ్ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ నేత రవీంద్ర



వసంతరావ్ చవాన్ కూడా నేడు ప్రమాణం చేశారు.

**కొనసాగుతున్న వాయిదాల పర్వం:** మరోవైపు, అదానీ వ్యవహారంతో ఉభయసభల కార్యకలాపాలకు గురువారం కూడా అంతరాయం కలిగింది. దానిపై చర్చకు విపక్షాలు పట్టుబట్టడంతో తొలుత వాయిదా పడిన రెండు సభలు మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి ప్రారంభమయ్యాయి. అయితే పరిస్థితిలో ఎలాంటి మార్పు లేకపోవడంతో తిరిగి శుక్రవారానికి వాయిదా పడ్డాయి.

# ఆగిన బాంబుల మోత



● అమల్లోకి వచ్చిన ఇజ్రాయెల్-హెజ్ బొల్లా కాల్పుల విరమణ ఒప్పందం
● లెబనాన్‌లో ప్రశాంతత- సంబరాలు చేసుకుంటున్న ప్రజలు
● 'విరమణ ఒప్పందం శాశ్వతంగా ఉండాలన్న డిమాండ్

హెజ్‌బొల్లా : పశ్చిమాసియాలో కొన్ని నెలలుగా రగులుతున్న నిప్పుకణికలు కాస్త చల్లారాయి. ఇజ్రాయెల్-హెజ్బొల్లా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రాగా, ఎట్టకేలకు లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు నిలిచిపోయాయి. దీంతో చాలా ప్రాంతాల్లో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య 14 నెలల క్రితం మొదలైన యుద్ధం ముగియడానికి ఈ ఒప్పందం కీలక ముందడుగుగా అమెరికా అధ్యక్షుడు బైడెన్ అభివర్ణించారు. ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా మధ్య కాల్పులకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. హెజ్‌బొల్లాతో ఇజ్రాయెల్ ప్రభుత్వం కాల్పుల విమరణకు అంగీకరించగా ఎట్టకేలకు కాల్పులు, బాంబు దాడుల మోత ఆగింది. ఈ ఉదయం ఏడున్నర గంటల నుంచి కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. ఈ విషయాన్ని స్వయంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించారు. ఇజ్రాయెల్- హెజ్‌బొల్లా మధ్య ఉద్రిక్తతలకు ముగింపు పలకడానికి అమెరికా చేసిన ప్రతిపాదనను ఇరు దేశాల ప్రధానమంత్రులు అంగీకరించారని, ఇది ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం శాశ్వతంగా ఉండాలని బైడెన్ ఆకాంక్షించారు ఒప్పందం ప్రకారం 60 రోజుల వ్యవధిలో ఇజ్రాయెల్ తన బలగాలను ఉపసంహరించుకోవాల్సి ఉండగా, లెబనాన్ సైన్యం తమ సరిహద్దులోని భూభాగాన్ని నియంత్రణలోకి తీసుకుంటుందని జో బైడెన్ అన్నారు. దక్షిణ ప్రాంతంలో లెబనాన్ దళాలతో పాటు ఐరాస శాంతి బృందాలను మోహరించ నుండగా అక్కడి పరిస్థితులను అమెరికా సారథ్యంలోని అంతర్జాతీయ బృందం పర్యవేక్షిస్తుందని బైడెన్ తెలిపారు. రానున్న రోజుల్లో గాజాలోనూ కాల్పుల విరమణ, బందీల విడుదలకు టర్కీ, ఈజిప్టు, ఖతార్ నాయకులతో చర్చలు జరుపుతామని వివరించారు. ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా మధ్య కుదిరిన ఒప్పందంలో కీలకపాత్ర పోషించిన ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ కూడా తాజా పరిణామాన్ని స్వాగతించారు. లెబనాన్ సార్వభౌమత్వాన్ని ఇజ్రాయెల్ గౌరవించాలని కోరారు. మరోవైపు ఈ కాల్పుల ఒప్పందాన్ని భారత్ స్వాగతించింది. తాజా పరిణామాలు శాంతి, స్థిరత్వానికి దారితీస్తాయని ఆశిస్తున్నట్లుగా భారత విదేశీ వ్యవహారాల శాఖ ఈ మేరకు ఓ ప్రకటను విడుదల చేసింది. దౌత్యం, చర్చలు ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని భారత్ ముందు నుంచే చెబుతుందని తెలిపింది.

**'ఉల్లంఘిస్తే బలంగా ప్రతిస్పందిస్తాం' :** తాజా పరిణామాలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా స్పందించారు. ఈ ఒప్పందం ఎన్ని రోజులు ఉంటుందనేది లెబనాన్ వైఖరిపైనే ఆధారపడి ఉందన్న ఆయన, తాము ఒప్పందాన్ని అమలు చేస్తున్నామని, ఉల్లంఘనలు జరిగితే మాత్రం బలంగా ప్రతిస్పందిస్తామని తేల్చిచెప్పారు. ఇజ్రాయెల్- హెజ్‌బొల్లా మధ్య కాల్పుల విరమణకు మూడు ప్రధాన కారణాలు ఉన్నట్లు నెతన్యాహు పేర్కొన్నారు. తమ సైనికుల క్షేమం సహా హమాస్‌ను ఒంటరిని చేయాలనేది తమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇజ్రాయెల్ సైన్యానికి ఆయుధాల పంపిణీలో జాప్యం జరిగినట్లు అంగీకరించిన నెతన్యాహూ త్వరలోనే అధునాతన ఆయుధాలు అందిస్తామని చెప్పారు. హమాస్‌ను అంతమొందించాలనే తమ లక్ష్యాన్ని పూర్తి చేసి తీరుతామని తేల్చిచెప్పారు. బందీలుగా ఉన్న వారందరినీ వెనక్కు తీసుకొస్తామని స్పష్టం చేశారు.

**ఇరాన్పై ఫోకస్ చేసేందుకే!:** కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ అంగీకరించడానికి మరో కారణం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలనేది ఇజ్రాయెల్ వ్యూహం అనే వాదన వినిపిస్తోంది. నెతన్యాహు దీనిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అటు లెబనాన్ తాత్కాలిక ప్రధాని నజీబ్ మికాటి కాల్పుల విరమణ ఒప్పందాన్ని స్వాగతించారు. విరమణ ఒప్పంద ప్రకటన అనంతరం ఆయన బైడెన్‌తో మాట్లాడినట్లు ప్రధాని కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ స్వాగతించారు. ఒప్పందాన్ని వీలైనంత త్వరగా ఇరు దేశాలు అమలు చేయాలని కోరారు. యుద్ధం కారణంగా వలస వెళ్లిన ప్రజలు తిరిగి లెబనాన్ చేరుకుంటున్నారు. చాలా కాలం తర్వాత లెబనాన్‌లో ప్రశాంత వాతావరణం నెలకొంది. కాల్పుల విరమణ ప్రకటించిన వెంటనే వలస వెళ్లిన ప్రజలు చాలాచోట్ల సంబరాలు చేసుకున్నారు. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చే గంట ముందు వరకు ఇజ్రాయెల్ లెబనాన్‌లోని బీరుట్‌పై భీకర దాడులు చేసింది. ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో 42మంది చనిపోయారు

# ఇస్కాన్‌పై నిషేధానికి బంగ్లా కోర్టు నిరాకరణ!


● బంగ్లాదేశ్ జెండాను అగౌరవపరిచారనే ఆరోపణలు ● చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును అరెస్టు చేసిన ఢాకా పోలీసులు
● తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిన పరిస్థితులు ● అనేక చోట్ల హింస, దాడులకు దిగిన ఉద్యమకారులు

ఢాకా: ఇస్కాన్ పై నిషేధించేందుకు బంగ్లాదేశ్‌లోని ఢాకా హైకోర్టు నిరాకరించింది. ఇటీవల చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో హిందూ సంస్థ కార్యకలాపాలపై నిషేధం విధించాలన్న పిటిషనర్ వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. అయితే, దేశంలో ఇస్కాన్ ఇటీవలి కార్యకలాపాలపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుందో నివేదిక ఇవ్వాలని అటార్నీ జనరల్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మరోవైపు ఇస్కాన్ తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతోందని, దీనిపై నిషేధం విధించాలని పది మందితో కూడిన సుప్రీం కోర్టు న్యాయమూర్తుల బృందం అక్కడి ప్రభుత్వానికి లీగల్ నోటీసు పంపించింది. ఇటీవలి ఘర్షణల్లో ఓ న్యాయవాది మరణానికి కారణమైన వారిని విచారించాలని డిమాండ్ చేసింది. అయితే, ఇస్కాన్ హిందూ మతానికి చెందిన సంస్థ అని, దాని కార్యకలాపాలపై దృష్టి సారిస్తున్నట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వం ఢాకా హైకోర్టుకు ఇటీవల తెలిపింది. బంగ్లాదేశ్ జెండాను అగౌరవపరిచారనే ఆరోపణలపై చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును ఢాకా పోలీసులు అరెస్టు చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. దీనిని వ్యతిరేకిస్తూ అక్కడి హిందువులు పెద్దఎత్తున నిరసనలు చేపడుతున్నారు. అయితే, గతంలో ఇస్కాన్‌లో క్రియాశీలంగా ఉన్న చిన్మయ్.. క్రమశిక్షణా చర్యల్లో భాగంగా అన్ని పదవులకు దూరమైనట్లు సమాచారం. మాజీ ప్రధాని షేక్ హసీనాపై ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ లో



విచారణ జరపాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ ఆదేశించారు. ఐసీసీ ప్రాసిక్యూటర్ కరీం ఏ ఖాన్‌తో ఈ అంశంపై చర్చించినట్లు ఆయన కార్యాలయం వెల్లడించింది. షేక్ హసీనాపై బంగ్లాదేశ్‌లో ఇప్పటికే 150కిపైగా కేసులు నమోదైన విషయం తెలిసిందే.

# మహా సీఎంగా ఫడ్నవీస్




● బీజేపీ అధిష్ఠానానిదే తుది నిర్ణయమన్న ఏక్ నాథ్ శిందే ● నా దృష్టిలో సీఎం అంటే కామన్ మ్యాన్. అని వ్యాఖ్యలు
● మహాయుతికి చారిత్రక విజయాన్నిచ్చిన ఓటర్లకు ధన్యవాదాలు

ముంబై : మహారాష్ట్రలో సీఎం పదవిపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్నాథ్ శిందే కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి విషయంలో బీజేపీ నిర్ణయానికి పూర్తి మద్దతిస్తామని, అందుకు తాను అడ్డంకి కాదని పేర్కొన్నారు. ఠాణేలోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బుధవారం శిందే మాట్లాడారు. మహాయుతి కూటమికి విజయాన్ని అందించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మహా సీఎంగా దేవేంద్ర ఫడణవీస్కే అవకాశం దక్కుతుందనే వార్తలు జోరుగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో శిందే ఈ వ్యాఖ్యలు చేశారు. తద్వారా, సీఎం నుంచి రేసు నుంచి తప్పుకున్నట్లు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. 'మహాయుతి కార్యకర్తలందరూ కష్టపడి పనిచేశారు. కూటమికి మహారాష్ట్ర ప్రజలు ఘన విజయం కట్టబెట్టారు. ఎన్నికల సమయంలో తెల్లవార్లు పనిచేశాను. రోజుకు రెండు మూడు గంటలు మాత్రమే నిద్రపోయాను. ఒక కార్యకర్తలా చెప్పులరిగేలా తిరిగాను. నా దృష్టిలో సీఎం అంటే కామన్ మ్యాన్. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చాను. కష్టాలన్నీ తెలుసు. మహిళలు, రైతులు ఇలా అన్నీ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు తీసుకొచ్చాం. మా సంక్షేమ పథకాలు చూసిన తర్వాతే ప్రజలు మళ్లీ పట్టం కట్టారు. సీఎంగా రెండున్నరేళ్లుగా చేసిన పని సంతృప్తినిచ్చింది. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రధాని మోదీ, అమిత్‌షా అండగా నిలిచారు. ప్రధాని మోదీ, అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడాను. సీఎం ఎంపిక విషయంలో వారు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటాను.' అని ఏక్‌నాథ్ శిందే తెలిపారు. సీఎంగా రెండోసారి కొనసాగించకపోవటంపై తాను అసంతృప్తికి గురైనట్లు జరుగుతున్న ప్రచారాన్ని శిందే ఖండించారు. అలాంటిదేమీ లేనదని, సీఎంగా ఉన్న సమయంలో తానకు బీజేపీ మద్దతు ఇచ్చిందని అనే గుర్తుంచుకోవాలని అన్నారు. మంగళవారం దిల్లీలో జరిగే ఎన్డీఏ సమావేశంలో ప్రభుత్వానికి సంబంధించిన అన్ని నిర్ణయాలు అక్కడ తీసుకుంటాని తెలిపారు. నూతన సీఎం విషయంలో ప్రధాని మోదీ నిర్ణయాన్ని అంగీకరిస్తానని స్పష్టం చేసినందుకు ఏక్‌నాథ్ శిందేకు మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాన్‌కులే కృతజ్ఞతలు తెలిపారు. దీంతో మహారాష్ట్ర సీఎం పదవిని ఫడణవీస్ చేపట్టడం ఖాయంగా కనిపిస్తోంది. దిల్లీలో జరిగే సమావేశంలో మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడణవీస్ పేరు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# జార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం



రాంచీ: జార?ండ్ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. జార?ండ్ రాజధాని రాంచీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ రాష్ట్ర గవర్నర్ సంతోష్ గాంగ్వార్.. హేమంత్ సోరెన్‌తో సీఎంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయనతోపాటు పలువురు ఎమ్మెల్యేలు.. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతోపాటు ఇండియా కూటమిలోని మిత్ర పక్ష పార్టీల అధినేతలు ఈ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఆయన సతీమణి సునీత కేజ్రీవాల్‌తోపాటు పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్, సమాజవాదీ పార్టీ అధినేత, మాజీ సీఎం అఖిలేష్ యాదవ్, ఆర్‌జేడీ నేత తేజస్వీ యాదవ్, డీఎంకే నేత, మంత్రి ఉదయనిధి స్టాలిన్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. 81 స్థానాలున్నా జార?ండ్ అసెంబ్లీకి రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. నవంబర్ 13, 20 తేదీల్లో పోలింగ్ నిర్వహించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నవంబర్ 23న వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమిలోని జార?ండ్ ముక్తి మోర్చా అత్యదిక స్థానాలను.. అంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన స్థానాలను గెలుచుకుంది. అలాగే మిత్ర పక్షాలు కాంగ్రెస్, ఆర్జేడీ, సీపీఐ ఎంఎల్ (ఎల్) తదితర పార్టీలు సైతం బరిలో నిలిపిన అభ్యర్థులు గెలిచారు. ఇక బీజేపీతోపాటు దాని భాగస్వామ్య పక్షాలు కొన్ని స్థానాలను మాత్రమే ఈ ఎన్నికల్లో దక్కించుకుంది. జార?ండ్ రాష్ట్రానికి నాలుగోసారి హేమంత్ సోరెన్ ఈ రోజు ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఈ ఏడాది మొదట్లో భూ కుంభకోణంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో నాటి సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. దీంతో ఆయన తన సీఎం పదవికి రాజీనామా చేశారు. నాటి నుంచి ఆయన బిర్సా ముండా జైల్లోనే ఉన్నారు. దాంతో జార?ండ్ సీఎంగా హేమంత్ సోరెన్ సమీప బంధువు చంపయి సోరెన్ బాధ్యతలు చేపట్టారు. అయితే ఇటీవల హేమంత్ సోరెన్‌కు బెయిల్ మంజూరుపై విడుదలయ్యారు. దీంతో జార?ండ్ సీఎంగా హేమంత్ సోరెన్ బాధ్యతలు చేపట్టనుండడంతో.. చంపయి సోరెన్ తన సీఎం పదవికీ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇక హేమంత్ సోరెన్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే.. చంపయి సోరెన్ బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన అనంతరం జార?ండ్‌లో అధికార పీఠాన్ని కైవసం చేసుకొనేందుకు బీజేపీ దాని మిత్ర పక్షాలు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. కానీ జార?ండ్ ఓటర్లు మాత్రం ఇండియా కూటమిలోని జేఎంఎం దాని మిత్రపక్షాలకే తమ మద్దతు ప్రకటించారు. దీంతో ఆ రాష్ట్రంలో అధికార పీఠాన్ని హేమంత్ సోరెన్ సారథ్యంలోని పార్టీ హస్త గతం చేసుకున్నాయి.

# ఢిల్లీలో పేలుడు.. హైటెన్షన్

● ప్రశాంత్ విహార్‌లో స్వీట్ దుకాణం వద్ద బాంబు పేలుడు
● ఘటనా స్థలంలో తెల్లని పౌడర్ ను గుర్తించిన పోలీసులు




ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు జరిగింది. రద్దీగా ఉండే ప్రశాంత్ విహార్‌లో ఓ స్వీట్ షాప్ వద్ద బాంబు పేలింది. పీవీఆర్ మల్టీప్లెక్స్ సమీపంలో పేలుడు జరగడం తీవ్ర కలకలం రేపింది. పేలుడు సమాచారంతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. అగ్నిమాపక సిబ్బంది కూడా అక్కడికి చేరుకున్నారు. పేలుడు జరిగిన ప్రాంతంలో తెల్లని పౌడర్ ను పోలీసులు గుర్తించారు. ఉదయం 11.48 గంటలకు పేలుడు జరగడంతో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పేలుడుతో ప్రాణ నష్టం జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. ఆ ప్రాంతంలో ఆటో పార్క్ చేసిన డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డారని పోలీసులు వివరించారు. పేలుడు జరిగిన తర్వాత ఆ ప్రాంతాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ ఏరియాను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. పేలుడుకు గల కారణం ఏంటి అని లోతుగా విచారిస్తున్నారు.

# ఆర్మీలో అవినీతి ఆరోపణలు

● రక్షణమంత్రి, కీలక అధికారులపై చైనా కొరడా
● ఆర్మీ పీఎల్‌ఏలో విస్తృత స్థాయిలో దర్యాప్తు



బీజింగ్: చైనా లో ఉన్నతస్థాయి మిలిటరీ అధికారి పై ప్రభుత్వం విచారణ చేస్తోంది. ఈ విషయాన్ని డ్రాగన్ రక్షణశాఖ గురువారం వెల్లడించింది. ఆ ఆధికారి పేరు మియావొ లి. ఆయన పొలిటికల్ వర్క్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌గా ఉన్నారు. అత్యంత శక్తివంతమైన ఈ మిలిటరీ కమిషన్.. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తోంది. గత ఏడాది నుంచి అవినీతి ఆరోపణలపై పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ లో విస్తృత స్థాయి విచారణ జరుగుతోంది. దీనిలో భాగంగా ఇటీవల రక్షణ మంత్రి డాంగ్ జున్‌ను ప్రశ్నించారు. ఇప్పటివరకు దాదాపు 9 మంది జనరల్స్, కొందరు రక్షణ రంగ ఎగ్జిక్యూటివ్‌లను నేషనల్ లెజిస్లేటివ్ బాడీ నుంచి తొలగించారని అంతర్జాతీయ కథనాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలోనే మియావొపై విచారణ జరుగుతోంది. పీఎల్ఏ నౌకాదళ మాజీ చీఫ్ డాంగ్.. 2023 డిసెంబర్‌లో రక్షణ మంత్రిగా నియమితులయ్యారు. అంతకుముందు లీ షాంగ్‌ఫూ రక్షణమంత్రిగా ఉన్నారు. ఆయన కొన్ని నెలలపాటు కనిపించకుండా పోయారు. తర్వాత ఆయన్ను పదవి నుంచి తొలగించడంతో డాంగ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. దశాబ్దం క్రితం చైనా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జిన్‌పింగ్ (%శఱ జీఱఅజూఱఅస్త్ర%).. దేశంలో అవినీతి వ్యతిరేక చర్యలను ముమ్మరం చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అనేక మంది అవినీతి అధికారులు పట్టుబడ్డారు. ఇదిలా ఉంటే.. తన విధానాలను నిరసించే వారిపైనా చైనా సర్కార్ ఉక్కుపాదం మోపుతుంటుంది. జిన్‌పింగ్ (%శఱ జీఱఅజూఱఅస్త్ర%) అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచి పారిశ్రామిక వేత్తల నుంచి మంత్రుల వరకు చాలా మంది అకస్మాత్తుగా అదృశ్యమవుతున్నారు. కొన్ని నెలలు, ఏళ్ల పాటు వారి జాడ ఉండదు. చైనా విదేశాంగ మంత్రి కిన్ గాంగ్ కూడా అలాగే అదృశ్యమయ్యారు. అలీబాబా గ్రూప్‌ను స్థాపించి అపర కుబేరుడిగా ఎదిగిన జాక్‌మా.. 2020లో అక్కడి ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించి చిక్కుల్లో పడ్డారు. తర్వాత ఆయన గ్రూప్‌పై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అనంతరం ఏడాదిన్నర పాటు కనిపించకుండా పోయారు.

# ప్రధాని మోడీతో జై శంకర్ భేటీ

బంగ్లా పరిస్థితులపై చర్చ

న్యూడిల్లి: బంగ్లాదేశ్ జెండాను అగౌరవపరిచారనే ఆరోపణలపై ఇస్కాన్ ప్రచారకర్త చిన్మయ్ కృష్ణదాస్ ప్రభు ను ఢాకా విమానాశ్రయంలో పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో అక్కడి హిందువులపై జరుగుతున్న దాడులు ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. ఈనేపథ్యంలోనే కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని మోదీ ని విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ కలిశారు. పొరుగుదేశంలోని పరిస్థితులపై ఇరువురు నేతలు చర్చించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు బంగ్లాదేశ్‌తో పాటు పొరుగుదేశాలతో భారత్ సంబంధాలపై శుక్రవారం జైశంకర్ పార్లమెంట్‌లో వివరించనున్నారు. చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టు నేపథ్యంలో ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు అక్కడి న్యాయస్థానం నిరాకరించింది. దీంతో పలు సంఘాలు అక్కడ ఆందోళనలకు దిగాయి. ఈక్రమంలో ఓ న్యాయవాది సైతం ప్రాణాలు కోల్పోయారు. దీంతో అక్కడ ఉద్రిక్తతలు మరింత ముదిరాయి. దీన్ని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ ఖండించారు. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ప్రపంచ దేశాధినేతలు ఖండిస్తున్నారు. మరోవైపు బంగ్లాదేశ్‌లోని ఉద్రిక్తతలపై పశ్చిమ్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ (%మీఱఎఱ దీఱఅవతీయవవ%) స్పందించారు. 'ఏ మతానికి హాని కలగకూడదు. ఇస్కాన్ నిర్వాహకులతో మాట్లాడాను. ఇతర దేశాల్లో జరుగుతున్న దాడులపై రాష్ట్ర ప్రభుత్వాలు కలగజేసుకోవు. కేంద్రమే దీనిపై స్పందించాలి' అని ఆమె పేర్కొన్నారు.



# ఊరువాడా కోలాహలం..

# ముంచుకొస్తున్న పెళ్లి ముహూర్తాలు

**గతఏడాది కన్నా రెట్టింపైన పెళ్లి ఖర్చులు**

**డిసెంబర్ లో 13 పెళ్లి ముహూర్తాలు**

**రెండు తెలుగు రాష్ట్రాలలో పెళ్లి సందడి**

**ఫంక్షన్ హాళ్ల కు భారీగా డిమాండ్**

**ఏటా 80 లక్షలనుంచి కోటి పెళ్లిళ్లు**

**గత ఏడాది కన్నా రెట్టింపైన పెళ్లి ఖర్చులు**

**తెలుగు రాష్ట్రాలతో పాటు భారత దేశం మొత్తం మరోసారి పెళ్లిళ్ల సీజన్ ) ప్రారంభం అయింది. గతంలో మూడు నెలల పాటు అధిక మూడాలు రావడంతో ఆగిన పెళ్లిల్లు.. మధ్యలో అడపాదడపా ఉన్న ముహూర్తాల కారణంగా మరింత మందిని వేచి ఉండేలా చేసింది. ఈ క్రమంలో నవంబర్, డిసెంబర్ రెండు నెలల్లో భారీగా పెళ్లి ముహూర్తాలు ఉన్నాయని పురోహితులు తెలిపారు. వివాహం, గృహ ప్రవేశం, పుట్టు వెంట్రుకలు, శంకుస్థాపనలు లాంటి శుభకార్యాలన్నింటికీ చాలా రోజులుగా బ్రేకులు పడ్డాయ్. నాలుగు నెలల నిరీక్షణ తర్వాత నవంబర్ 12, 2024 మంగళవారం నుంచి ముహూర్తాలే ముహూర్తాలు. 2024, 2025సంవత్సరాల్లో ఏ నెలలో ఏయే తేదీల్లో మంచి ముహూర్తాలున్నాయో తెలుసుకుందాం.**



ప్రతి వ్యక్తి జీవితంలో పెళ్లి చాలా ముఖ్యమైన విషయం. ఇది ఇద్దరు వ్యక్తుల కలిసి జంటగా మారడమే కాదు.. జీవిత పయనంలో రెండు కుటుంబాలు కలిసి ఆనందంగా ప్రయాణించడం. ఇంత ముఖ్య విషయమైన పెళ్లకి హిందూ మతంలో చాలా ఇంపార్టెన్స్ ఉంది. అందుకే జ్యోతిషశాస్త్రం ప్రకారం వివాహానికి మంచి ముహూర్తం చూసుకుంటారు. గ్రహాలు, నక్షత్రాలు, పంచాంగం ప్రకారం 2025 సంవత్సరంలో వివాహానికి చాలా అనుకూలమైన తేదీలు ఉన్నాయి. ఈ తేదీలు వైవాహిక జీవితాన్ని విజయవంతం చేయడానికి మాత్రమే కాకుండా కొత్తగా పెళ్లయిన జంటల జీవితం పరస్పర ప్రేమ, ఆప్యాయతలతో ఆనందంగా సాగేలా చేస్తాయని జ్యోతిష్యులు చెబుతున్నారు.

### అదొక మధురానుభూతి

ప్రతి ఒక్కరికీ జీవితంలో అందరి సమక్షంలో చేసుకునే పెళ్లిరోజు అదొక మధురానుభూతి. ఆ జ్ఞాపకాలను వృద్ధాప్యం వచ్చే దాకా తీపి గుర్తులుగా మలుచుకునే దివ్యమైన రోజు. అందుకే కొం దరు డబ్బున్న శ్రీమంతులు వేల సంఖ్యలో బంధుమిత్రులను పిలిచి కనీవినీ ఎరుగని రీతిలో వివా హం చేసుకుంటారు. మధ్య తరగతి వర్గం వారికున్న దాంట్లోనే ఘనంగా వందల్లో బంధుమిత్రులను ఆహ్వానించి పెళ్లి వేడుక చేసుకుంటారు. అసలు డబ్బులు ఖర్చు పెట్టేందుకు ఇష్టపడని వారు గుళ్లల్లో, రిజిస్టర్ మ్యారేజ్తో సరిపుచ్చుకుంటారు. ఇలా దారులు వేరైనా లక్ష్యం మాత్రం వివాహ బంధంతో ఒక్కటవ్వడమే. నవంబరులో పెళ్లి ముహూర్తాలుశుభకార్యం జరపాలంటే మంచి ముహూర్తం తప్పనిసరి. అందుకే శుభసమయాల కోసం ఎన్ని నెలలైనా ఎదురుచూస్తూ ఉంటారు. మంచి రోజులు లేక ఈ సంవత్సరం పెళ్లి, శంకుస్థాపన, గృహ ప్రవేశం లాంటి కార్యక్రమాలు దాదాపు నాలుగు నెలలుగా బ్రేకులు పడ్డాయి. అలా పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలను వాయిదా వేసుకున్న వారికి గుడ్ న్యూస్.



### డిసెంబర్ నెలలో

.రానున్న డిసెంబర్ నెలలో పెళ్లిళ్లు చేసుకునేవారికి గట్టిగానే శుభ ముహూర్తాలు ఉన్నాయని పురోహితులు చెబుతున్నారు. డిసెంబర్ 4 నుంచి 7 వరకూ వరుసగా మంచి ముహూర్తాలు ఉన్నాయి. 10,11,14, 20, 22, 24, 25 తేదీలలో కూడా మంచి ఘడియలు ఉన్నాయి. మొత్తానికి వచ్చే ఈ 13 రోజుల ముహూర్తాలలో రెండు తెలుగు రాష్ట్రాలలో మొత్తం మీద కొన్ని వేల జంటలు ఒక్కటి కాబోతున్నాయి. అయితే జనవరి నెలలో మంచి ముహూర్తాలు లేవని, మళ్లీ మాఘమాసంలోనే ముహూర్తాలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు. దీంతో ఇప్పటికే ఎంగేజ్మెంట్ జరుపుకుని మంచి ముహూర్తం కోసం ఎదురుచూస్తున్న జంటలకు ఈ డిసెంబర్ నెలలో ఏకంగా 13 రోజుల మంచి ముహూర్తాలు దొరకడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### భలే గిరాకీ

పెళ్లి ముహూర్తాలు దగ్గరపడటంతో ఫంక్షన్ హాళ్లకు మంచి గిరాకీ ఏర్పడింది. గృహ ప్రవేశాలు, వివాహాలకు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు మొదలగునవి ఉన్నాయి అత్యధికంగా పెళ్లిళ్లు జరుగుతుండటం ఫంక్షన్ హాల్స్కు, క్యాటరింగ్ వాళ్లకి ఇంకా చాలా మందికి ఉపాధి కలుగుతుంది ఇక పంతుళ్లు, మేళ తాళాలు, బ్యాండ్ బాజాలు, క్యాటరింగ్, టెంట్లు తదితర కార్యక్రమాలు తప్పనిసరి కాబట్టి వీటికి బాగా డిమాండ్ ఏర్పడింది . ఇక మండపం సెట్లు వేసే కార్మికులు కూడా ఈసారి భారీగా డిమాండ్ చేస్తున్నారు. ఇక ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లకు ఉండే డిమాండ్ మామూలుగా లేదు. మంచి ఎక్స్పర్ట్ వీడియో గ్రాఫర్ కోసం కొన్ని నెలల ముందుగానే ఒప్పందం చేసుకోవాలి. ఈ మధ్య వెడ్డింగ్ షూట్ అంటూ పాన్ ఇండియా తరహాలో గ్రాఫిక్స్ జోడించి, అవసరమైతే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో డబ్బులు ఎంతైనా ఫర్వాలేదని, దాదాపు పెళ్లికి ఎంతవుతుందో అంతకు మించి వెడ్డింగ్ షూట్లకు ఖర్చుపెడుతున్నారు

### మూడు రోజులు అత్యంత వైభవంగా

. మరి ఇప్పుడు బాగా డబ్బున్న శ్రీమంతులే సంగీత్ అంటూ, పెళ్లి, రిసెప్షన్ అంటూ రెండు మూడు రోజులు అత్యంత వైభవంగా కనీవినీ ఎరుగని రీతిలో వివాహ వేడుకలు జరిపిస్తున్నారు. మధ్యతరగతి, అల్పాదాయ వర్గాలు ఇవేమీ లేకుండానే పెళ్లికి వచ్చి అక్షింతలు వేస్తే చాలనుకొని ఆ పూటకు మాత్రమే భోజన కార్యక్రమాలు నిర్వహించి చేతులు దులిపేసుకుంటున్నారు. దూర ప్రాంతాలనుంచి వచ్చే వారు సైతం వారి ఏర్పాట్లు వాళ్లు చేసుకుని ఒక్క పూట ఉండి నూతన జంటను ఆశీర్వదించి వెళ్లిపోతున్నారు.

### భోజనాలకే..

ఒక్క భోజనాల ఖర్చే ప్లేటు రూ.500 నుంచి రూ. 2 వేలు ఖర్చుపెడుతున్నారు. ఇందులో మళ్లీ వెజ్, నాన్ వెజ్ అని చాలానే ఉంటాయి. ఇక వెజ్ అయితే గట్టిగానే వంటకాలు ఉంటాయి. నాన్ వెజ్ అయితే ముక్కకు తోడు సుక్క పడాల్సిందేనని డిమాండ్ కూడా గట్టిగానే ఉంటోంది. అటు వెజ్, ఇటు నాన్వెజ్లో వేస్ట్ పారేసేదే ఎక్కువ అని ఈ మధ్య ఎవరినోట చూసినా ఇదే మాట వినిపిస్తోంది. ఇక ఏ ఏటికా ఏడాది వస్త్రాల రేట్లు కూడా రెట్టింపు అవుతున్నాయి. పెళ్లి మండపం ఒక్క రోజుకే రూ. లక్ష నుంచి 10 లక్షల వరకూ ఉంటోందంటే వివాహ ఖర్చులు ఏ రేంజ్లో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. అందుకే పెళ్లి చేసి చూడు, ఇల్లు కట్టి చూడు అనే సామెత ఊరికే పుట్టలేదు.

## 2025 శుభ ముహూర్తాల వివరాలు

జనవరి 2025లో వివాహానికి అనుకూలంగా ఉన్న కొన్ని తేదీలు ఇక్కడ ఉన్నాయి. ఈ నెల మకర సంక్రాంతి తర్వాత వివాహ ముహూర్తాలు మొదలవుతాయి. జనవరి 16, 17, 18, 19, 21, 22, 24 పెళ్లి వేడుకలకు అత్యంత అనుకూలమైన తేదీలు. 3ఫిబ్రవరి 2025లో బసంత్ పంచమి పండుగ రోజు వివాహం చేసుకోవడం శుభప్రదంగా చెబుతారు. దీంతో పాటు ఫిబ్రవరి 7, 13, 14, 15, 18, 19, 20, 21, 25 తేదీలు ఉత్తమమైనవి. మార్చి నెలలో చలి తగ్గి ఎండలు మొదలయ్యే సమయం కావడంతో ఈ నెలలో ఎక్కువగా పెళ్లిళ్లు ప్లాన్ చేస్తుంటారు.

మీరు మార్చి నెలలో వివాహం చేసుకోవాలని ఆలోచిస్తున్నట్లయితే ఈ నెల 1, 2, 6, 7, 12 తేదీలు అనుకూలమైనవి. ఏప్రిల్ నెల వివాహానికి చాలా పవిత్రమైనదిగా పండితులు చెబుతున్నారు.

అక్షయ తృతీయ పండుగ ఈ నెలలోనే ఏప్రిల్ 30 న వస్తుంది. అక్షయ తృతీయ రోజున శుభ ముహూర్తాన్ని కూడా చూసుకోవాల్సిన అవసరం లేకుండా వివాహం చేసుకోవచ్చు. ఇది కాకుండా ఈ నెలలో వివాహానికి 14, 16, 18, 19, 20, 21, 25, 29, 30 తేదీల్లో శుభ ముహూర్తాలు ఉన్నాయి.

4మే నెలలో 1, 5, 6, 8, 15, 17, 18 తేదీల్లో పెళ్లి ముహూర్తాలు ఉన్నాయి.

జూన్ 1, 2, 4, 7వ తేదీలను వివాహానికి అనుకూల సమయాలుగా పండితులు గుర్తించారు. ఈ రోజుల్లో వివాహం చేసుకోవడం వల్ల వైవాహిక జీవితంలో శ్రేయస్సు, సంతోషం ఉంటుందని వారు చెబుతున్నారు.

జూలై 2025 నుండి అక్టోబర్ 2025 వరకు వివాహానికి ముహూర్తాలు లేవు. ఆ సమయంలో విష్ణువు నాలుగు నెలల పాటు యోగ నిద్రలో ఉంటాడట. అందువల్ల ఆ సమయంలో పెళ్లిళ్లు చేసుకోరు.

నవంబర్ నెలలో 2, 3, 6, 8, 12, 13, 16, 17, 18, 21, 22, 23, 25, 30 తేదీలు వివాహం చేసుకోవడం శుభప్రదం. మీరు ఈ తేదీల శుభ సమయాన్ని తెలుసుకొని ముహూర్తం పెట్టించుకోవచ్చు.

డిసెంబరులో పెళ్లికి కొన్ని ప్రత్యేక తేదీలు ఫిక్స్ చేశారు. ఈ నెలలో 4, 5, 6వ తేదీలు వివాహానికి సానుకూల శక్తిని అందిస్తాయి. వివాహాన్ని ప్లాన్ చేస్తున్నప్పుడు ఈ పవిత్రమైన తేదీలతో పాటు మీకు అనుకూలమైన తేదీ, సమయాన్ని నిర్ణయించుకోండి. ముఖ్యంగా మీ కుటుంబ లేదా గ్రామ పురోహితుడిని సంప్రదించి వధూవరుల జాతకాలకు సరైన తేదీని నిర్ణయించుకోండి.



## రానున్న ఐదు నెలలు అన్ని మంచి ఘడియాలు

నవంబర్ నుండి మార్చి వరకు దాదాపు 5 లక్షల పెళ్లిళ్లు జరగనున్నాయి. ఏటా రూ.10 లక్షల కోట్లుకేవలం పెళ్లిళ్ల కోసమే భారతీయులు ఏటా రూ.10 లక్షల కోట్లు ఖర్చుపెడుతున్నారని ఓ సర్వే సంస్థ జెఫరీస్ తెలియజేసింది. భారత దేశంలో విద్యార్థుల చదువుల మీద కన్నా వారి వివాహంపైనే డబుల్ ఖర్చులు పెడుతున్నట్లు తేలింది. అంతేకాదు ఏటా ఒక్క భారత్లోనే 80 లక్షల నుంచి కోటి పెళ్లిళ్లు జరుగుతున్నాయి. అమెరికాలో 70 మిలియన్ల పెళ్లి కోసం ఖర్చుపెడుతుంటే అంతకు రెట్టింపు స్థాయిలో భారత్లో ఖర్చుపెడుతున్నారంటే ఆశ్చర్యం కలగక మానదు. ఒకప్పుడు ఇండియాలో పెళ్లిళ్లు అంటే ఐదు రోజులు తప్పకుండా చేసేవారు. బంధుమిత్రులందరినీ ఐదు రోజులుండేలా బస ఏర్పాటు చేసి, వారి గౌరవ మర్యాదలకు భంగం కలగకుండా చూసుకునేవారు





## ఆ పార్టీలో చేరితే నాపై నిషేధం ఎత్తేస్తారు

డోపింగ్ పరీక్షకు నమూనా ఇవ్వడానికి నిరాకరించి నాలుగేళ్ల పాటు నిషేధానికి గురైన భారత స్టార్ రెజ్లర్, టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత బజరంగ్ వునియా కీలక వ్యాఖ్యలు చేశాడు. రాజకీయపరమైన కారణాలతోనే తనపై నిషేధం పడిందని పేర్కొన్నాడు. బీజేపీలో చేరితే తనపై నిషేధం ఎత్తివేస్తారని బజరంగ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు.జాతీయ జట్టు ఎంపిక ట్రయల్స్లో డోపింగ్ పరీక్ష కోసం నమూనాను సమర్పించడానికి నిరాకరించినందుకు నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా) నాలుగేళ్ల పాటు సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇదే నేరానికి సంబంధించి తొలుత ఏప్రిల్లో నాడా బజరంగ్పై తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ఆ తర్వాత 'నాడా క్రమశిక్షణ సంఘం' (ఏడీడీపీ) బజ్రంగ్పై నిషేధాన్ని తాత్కాలికంగా ఎత్తివేసింది. నాడా తదుపరి నోటీసులు ఇచ్చేదాకా బజరంగ్పై సస్పెన్షన్ ఎత్తివేస్తున్నట్టు ఏడీడీపీ తెలిపింది.
ఎక్స్పైరీ అయిన కిట్లు వాడటంపై తాను అడిగిన ప్రశ్నలకు నాడా బదులివ్వలేదని బజరంగ్ వునియా వివరణ ఇవ్వడంతో.. ఏడీడీపీ తాత్కాలింకగా సస్పెన్షన్ను రద్దు చేసింది. కానీ నాడా ఛార్జ్ నోటీసులతో మరోసారి కొరడా ఝుళిపించి నిషేధాన్ని కొనసాగించింది. తాజాగా, బజరంగ్ డోపింగ్ నిబంధలు ఉల్లంఘించినట్లు ఏడీడీపీ గుర్తించింది. ఆర్టికల్ 10.3.1 ప్రకారం ఆంక్షలకు బజరంగ్ అతనిపై సస్పెన్షన్ వేటును కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ 23 నుంచి నాలుగేళ్ల పాటు బజరంగ్పై అనర్హత వేటు కొనసాగుతోందని ప్యానెల్ వివరించింది.
అయితే రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ ప్రెసిడెంట్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టినందుకే తనపై వేటు పడిందని బజరంగ్ వునియా ఆరోపించాడు. కేంద్ర సంస్థలన్నీ బీజేపీ చేతుల్లోనే ఉన్నాయని, తనపై ప్రతీకారం తీర్చుకునేందుకే నిషేధం విధించారని అన్నాడు. బీజేపీలో చేరితే తనపై నిషేధాన్ని ఎత్తివేస్తారని పేర్కొన్నాడు. బ్రిజ్ భూషణ్పై నిరసనల అనంతరం బజరంగ్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. హర్యానా ఎన్నికల్లో కూడా ప్రచారం చేశాడు.

## షమీకి బీసీసీఐ
# డెడ్ లైన్..!



టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) డెడ్ లైన్ విధించినట్లు తెలుస్తోంది. చీలమండ గాయంతో ఏడాది పాటు ఆటకు దూరంగా ఉన్న షమీ.. ఇటీవలే రంజీ ట్రోఫీతో వునరాగమనం చేశాడు. ప్రస్తుతం సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఆడుతున్నాడు.
ఈ రెండు టోర్నీల్లో షమీ మెరుగైన ప్రదర్శన చేయడంతో టీమిండియాలోకి వునరాగమనం చేస్తాడని అంతా అనుకున్నారు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ రెండో టెస్ట్ లేదా మూడో టెస్టు్క షమీ అందుబాటులోకి వస్తాడని కూడా వార్తలు వచ్చాయి. కానీ షమీకి బీసీసీఐ రెండు కండీషన్స్ పెట్టిందని, డెడ్లైన్లోగా వాటిని అందుకుంటేనే అతను ఆసీస్ పర్యటకు వెళ్తాడని మరో ప్రచారం తెరపైకి వచ్చింది.
ప్రస్తుతం షమీ అధిక బరువు ఉన్నాడని, అతను ఆసీస్ పర్యటనకు వెళ్లాలంటే బరువు తగ్గాలని, పూర్తి ఫిట్నెస్ సాధించాలని ఓ బీసీసీఐ అధికారి తెలిపాడు. 'బీసీసీఐ వైద్యబృ ఎందం నిరంతరం మహమ్మద్ షమీని పర్యవేక్షిస్తోంది. అతను ఎలా బౌలింగ్ చేస్తున్నాడనే విషయాన్ని గమనిస్తోంది. మెడికల్ టీమ్ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్(ఎన్ఓసీ) వస్తేనే షమీ రీఎంట్రపై బీసీసీఐ ఓ నిర్ణయానికి రానుంది.
రంజీ ట్రోఫీతో పాటు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ తొలి రౌండ్ మ్యాచ్లో షమీ బౌలింగ్పై బీసీసీఐ ఫోకస్ పెట్టింది. కానీ టీ20ల్లో నాలుగు ఓవర్ల స్పెల్ కాబట్టి అతని ఫిట్నెస్పై తుది నిర్ణయం తీసుకునే అవకాశం లేదు. అతడు టీమిండియాలోకి రీఎంట్ర ఇవ్వాలంటే రెండు విషయాల్లో పాస్ అవ్వాల్సిందే.
డిసెంబర్ రెండో వారం లోపే ఆ టెస్టును క్లియర్ చేయాలి. ప్రస్తుతం షమీ అధిక బరువుతో ఉన్నాడు. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లాలంటే అతను బరువు తగ్గాలి. పూర్తి స్థాయి ఫిట్నెస్ సాధించాలి. వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఉంది. ఆ టోర్నీని దృష్టిలో ఉంచుకొని సీనియర్ బౌలర్పై ఆందోళన లేకుండా చూడాలి.'అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.

## పవర్ప్లేలో పూనకాలే.. పది ఫ్రాంచైజీల
# విధ్వంసకర ఓపెనర్లు వీళ్లే!





ఐపీఎల్ మెగా వేలం ముగిసింది. జెడ్డా వేదికగా ఆది, సోమవారాల్లో జరిగిన ఈ మెగా ఆక్షన్ అంచనాలకు మించి సాగింది. మొత్తంగా 182 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసిన 10 ఫ్రాంచైజీలు రూ.639.15 కోట్లు ఖర్చుపెట్టాయి. ఇందులో 62 మంది విదేశీ ఆటగాళ్లున్నారు. అయితే మెగా ఆక్షన్ అనంతరం ఫ్రాంచైజీలన్నీ తమ బలాన్ని మరింత పెంచుకున్నాయి. తమ ప్రధాన ఆటగాళ్లు దూరమైనా,అంతే సమర్థులతో కొన్ని ఫ్రాంచైజీలు జట్టును తిరిగి నిర్మించుకున్నాయి.
అయితే ఓపెనింగ్ జోడీలపై అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన, ఉప్పల్-ఢిల్లీ వంటి ఫ్లాట్ పిచ్లతో గత సీజన్లో పరుగుల వరద పారింది. పవర్ప్లేలో ఓపెనర్లు విధ్వంసకర ఆటతో లీగ్కు సరికొత్త ఊపును తెచ్చారు. మరి, అదే జోరును వచ్చే సీజన్లో కొనసాగించడానికి ఏ జట్టు నుంచి ఎవరెవరు ఓపెనర్లుగా వస్తున్నారని ఫ్యాన్స్ విపరీతంగా సెర్చ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పది ఫ్రాంచైజీల ఓపెనర్ల జాబితా (అంచనా), వాళ్ల కోసం ఫ్రాంచైజీలు ఖర్చు చేసిన ధర వివరాలు మీ కోసం..
కోల్కతా నైట్ రైడర్స్: సునీల్ నరైన్ (రూ. 12 కోట్లు) - క్వింటన్ డికాక్ (రూ. 3.60 కోట్లు)
సన్రైజర్స్ హైదరాబాద్: అభిషేక్ శర్మ (రూ. 14 కోట్లు) - ట్రావిస్ హెడ్ (రూ. 14 కోట్లు)
రాజస్థాన్ రాయల్స్: యశస్వీ జైస్వాల్ (రూ. 18 కోట్లు) - సంజు శాంసన్ (రూ. 18 కోట్లు)
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: విరాట్ కోహ్లి (రూ. 21 కోట్లు) - ఫిలిప్ సాల్ట్ (రూ. 11.50 కోట్లు)
ముంబై ఇండియన్స్: రోహిత్ శర్మ (రూ. 16.30 కోట్లు) - విల్ జాక్స్ (రూ. 5.25 కోట్లు)
చెన్నై సూపర్ కింగ్స్: రుతురాజ్ గైక్వాడ్ (రూ. 18 కోట్లు)- డెవాన్ కాన్వే (రూ. 6.25 కోట్లు)
పంజాబ్ కింగ్స్: ప్రభ్సిమ్రాన్ సింగ్ (రూ. 4 కోట్లు) - జోస్ ఇంగ్లిష్ (రూ. 2.60 కోట్లు)
ఢిల్లీ క్యాపిటల్స్: కేఎల్ రాహుల్ (రూ. 14 కోట్లు) -జేక్ ఫ్రేజర్ మెక్గర్క్ (రూ. 9 కోట్లు)
లక్నో సూపర్ జెయింట్స్: ఎయిడెన్ మార్క్రమ్ (రూ. 2 కోట్లు)- మిచెల్ మార్ష్ (రూ. 3.40 కోట్లు)
గుజరాత్ టైటాన్స్: శుభ్మన్ గిల్ (రూ. 16.5 కోట్లు) - జోస్ బట్లర్ (రూ. 15.75 కోట్లు).

## ఆరెంజ్ ఆర్మీ ప్రేమ అద్భుతం..
# ఇక సెలవు



సన్రైజర్స్ హైదరాబాద్తో ఉన్న 11 ఏళ్ల బంధానికి ముగింపు పలుకుతూ స్టార్ ఫాస్ట్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ భావోద్వేగానికి గురయ్యాడు. ఎస్ఆర్హెచ్ను వీడినప్పటికీ.. ఆరెంజ్ ఆర్మీతో ప్రేమ కొనసాగుతుందని భువీ పేర్కొన్నాడు. సన్రైజర్స్ అభిమానుల ప్రేమ ఓ అద్భుతమని తెలిపాడు. ఇటీవల జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో భువనేశ్వర్ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రూ.10.75 కోట్లకు దక్కించుకున్న విషయం తెలిసిందే.అయితే కనీస ధర రూ.2 కోట్లతో వేలానికి వచ్చిన భువనేశ్వర్ కోసం సన్రైజర్స్ హైదరాబాద్ బిడ్ వేయలేదు. ఈ పేసర్ కోసం ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ తీవ్రంగా పోటీపడ్డాయి. అయితే రూ.10.50 కోట్ల తర్వాత భువీ కోసం ఆర్సీబీ బిడ్ను వేసి దక్కించుకుంది. 2014లో భువనేశ్వర్ను ఎస్ఆర్హెచ్ రూ.4.25 కోట్లకు దక్కించుకుంది. ఆ తర్వాత నుంచి ఫ్రాంచైజీలోనే కొనసాగించింది. కానీ 34 ఏళ్ల ఈ స్వింగ్ కింగ్ను రిటైన్ చేసుకోని సన్రైజర్స్ యాజమాన్యం వేలంలోనూ సొంతం చేసుకోవడానికి ప్రయత్నించలేదు.
ఐపీఎల్ 176 మ్యాచ్లు ఆడిన భువనేశ్వర్ 181 వికెట్లు పడగొట్టాడు. లీగ్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన నాలుగో బౌలర్గా కొనసాగుతున్నాడు. 2016లో సన్రైజర్స్ హైదరాబాద్ విజయం సాధించడంలో భువీ కీలక పాత్ర పోషించాడు. 2016, 2017 సీజన్లలో అత్యధిక వికెట్లు తీసి వరుసగా పర్పుల్ క్యాప్ను అందుకున్నాడు. వరుసగా రెండు సార్లు పర్పుల్ క్యాప్ను అందుకున్న బౌలర్గా భువనేశ్వర్ చరిత్ర సృష్టించాడు. అయితే 2009లో ఆర్సీబీ తరవున ఐపీఎల్లో అరంగేట్రం చేసిన భువీ తిరిగి తమ తొలి ఫ్రాంచైజీకి చేరాడు."సన్రైజర్స్ హైదరాబాద్తో 11 ఏళ్ల అద్భుత ప్రయాణం తర్వాత గుడ్ బై చెప్పే సమయం వచ్చింది. ఎస్ఆర్హెచ్తో ఎన్నో మరువురాని అనుభూతులు, తిరుగులేని విజయాలు ఉన్నాయి. ఇక్కడ ఓ అద్భుతమైన విషయం.. అభిమానుల ప్రేమ. మీ మద్దతు నిరంతరం కొనసాగింది. మీ ప్రేమ, మద్దతును నాతో ఎప్పటికీ కొనసాగిస్తాను" అని భువనేశ్వర్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నాడు.

# భారత్ రానంటే.. మా నుంచి ఓ కండిషన్-పాకిస్థాన్ బోర్డు





ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై సందిగ్ధత కొనసాగుతోంది. పాకిస్థాన్ వేదికగా వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ టోర్నీని నిర్వహించాల్సి ఉంది. కానీ పాక్కు ఎట్టిపరిస్థితుల్లో టీమిండియను పంపించమని బీసీసీఐ స్పష్టం చేయడం, మరోవైపు హైబ్రిడ్ మోడల్లో టోర్నీని నిర్వహించడానికి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఒప్పుకోకపోవడంతో.. ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు.
2008 ముంబయి దాడుల అనంతరం భారత జట్టు పాకిస్థాన్లో పర్యటించని విషయం తెలిసిందే. ద్వైపాక్షిక సిరీస్లతో పాటు ఆసియా కప్ వంటి టోర్నీల కోసం టీమిండియా తమ దేశానికి రావాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఎన్నిసార్లు విన్నవించినా బీసీసీఐ అంగీకరించలేదు. ఇటీవల పాక్ ఆతిథ్యం ఇచ్చిన ఆసియా కప్ను హైబ్రిడ్ మోడల్లో శ్రీలంక వేదికగా మ్యాచ్లు ఆడింది.అదే తరహాలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత మ్యాచ్లు కూడా ఇతర దేశాల్లో మ్యాచ్లు నిర్వహించాలని బీసీసీఐ ఐసీసీతో చెప్పింది.
అయితే తాజాగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మోహ్సిన్ నఖ్వీ ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ గురించి స్పందిస్తూ.. తమ దేశానికి టీమిండియా రాకపోతే, భవిష్యత్లో భారత్ వేదికగా జరిగే మెగాటోర్నీలకు తమ జట్టును పంపించమని పేర్కొన్నాడు. మరో ఆరేళ్లలో భారత్ అయిదు మెగాటోర్నీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. 2025లో ఉమెన్స్ వన్డే వరల్డ్ కప్, మెన్స్ ఆసియా కప్పకు; 2026లో శ్రీలంకతో సంయుక్తంగా మెన్స్ టీ20 వరల్డ్ కప్కు; 2029లో మెన్స్ ఛాంపియన్స్ ట్రోఫీ; 2031లో బంగ్లాదేశ్తో కలిసి వన్డే వరల్డ్ కప్కు ఇండియా ఆతిథ్యంఇవ్వనుంది.
ఛాంపియన్స్ ట్రోఫీ ఈవెంట్ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ఐసీసీ- ఎందుకంటే?ఛాంపియన్స్ ట్రోఫీ ఈవెంట్ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ఐసీసీ- ఎందుకంటే?
"పాకిస్థాన్కు టీమిండియాను పంపించడానికి అంగీకరించకపోతే, భారత్లో జరిగే ఈవెంట్స్లోనూ పాకిస్థాన్ జట్టు ఆడదు. అసమానతను మేం ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించం. ఐసీసీ సమావేశంలో ఏం జరిగినా.. మా ప్రజలకు మంచి జరిగే నిర్ణయాలను తీసుకువస్తానని హామీ ఇస్తున్నాను. ఇక డిసెంబర్లో జై షా ఐసీసీ బాధ్యతలు అందుకోనున్నాడు. బీసీసీఐ నుంచి ఐసీసీకి మారిన తర్వాత అతను ఐసీసీ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తాడని భావిస్తున్నాను. ఆ పదవిని స్వీకరించిన ఎవరైనా సరే, సంస్థ సంక్షేమం గురించే ఆలోచించాలి" అని మోహ్సిన్ నఖ్వీ పేర్కొన్నాడు.

## కోచ్గా నేను చూసిన
# అత్యుత్తమ ఆటగాడు పృథ్వీ షా



టీమిండియా యువ ఓపెనర్ పృథ్వీ షాపై పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. కోచ్గా తాను చూసిన అత్యుత్తమ ఆటగాళ్లలో పృథ్వీ షా ఒకడని కొనియాడాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో పృథ్వీ షా అన్సోల్డ్గా నిలవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందన్నాడు.సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా నవంబర్ 24, 25 తేదీల్లో జరిగిన మెగా వేలంలో రూ. 75 లక్షల కనీస ధరతో అందుబాటులో ఉన్న పృూథ్వీ షాను ఫ్రాంచైజీలు కొనుగోలు చేయలేదు. దాంతో అతను అన్సోల్డ్గా నిలిచాడు. ఫామ్లో లేకపోవడం.. ఫిట్నెస్ సమస్యలతో బాధపడుతుండటంతో పృథ్వీ షాను ఫ్రాంచైజీలు పట్టించుకోలేదు. అంతేకాకుండా అతని క్రమశిక్షణరాహిత్యం కూడా వేలంలో అన్సోల్డ్ నిలవడానికి కారణమైంది.
2018లో ఢిల్లీ క్యాపిటల్స్ తరవున ఐపీఎల్లోకి అరంగేట్రం చేసిన పృథ్వీ షా.. ఏడేళ్ల పాటు ఆ జట్టులోనే కొనసాగాడు. నిలకడలేమి ఫామ్తో సతమతమైనా అతనికి ఢిల్లీ క్యాపిటల్స్ అండగా నిలిచింది. కానీ తాజా సీజన్లో మాత్రం ఢిల్లీ క్యాపిటల్స్ కూడా పృథ్వీ షాను బేస్ ప్రైజ్కు కొనుగోలు చేసేందుకు కూడా ఆసక్తి చూపలేదు.
పృథ్వీ షా అన్సోల్డ్గా నిలవడంపై రికీ పాంటింగ్ విచారం వ్యక్తం చేశాడు. గడ్డు పరిస్థితులను ధాటుకొని అతను కచ్చితంగా వుంజుకుంటాడని చెప్పాడు. 'ఐపీఎల్ మెగా వేలంలో పృూథ్వీ షా అమ్ముడుపోకపోవడం చాలా బాధాకరం. నా కోచింగ్ కెరీర్లో ఇప్పటి వరకు నేను చూసిన అత్యుత్తమ ఆటగాళ్లలో పృూథ్వీ షా ఒకడు. కనీసం అతను చివరి రౌండ్లోనైనా అమ్ముడుపోతాడని భావించాను. కానీ అలా జరగలేదు.
వేలంలో అన్సోల్డ్గా మిగిలినప్పటికీ.. ఫ్రాంచైజీల కళ్లు అన్నీ అతడిపైనే ఉన్నాయి. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఒక్క విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడితే అతన్ని తీసుకునేందుకు ఫ్రాంచైజీలు పోటీపడుతాయి. గడ్డు పరిస్థితులకు ధాటుకొని పృథ్వీ షా కచ్చితంగా తిరిగి వస్తాడు.'అని రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు.
పృూథ్వీ షాతో రికీ పాంటింగ్ మంచి సంబంధం ఉంది. ఐపీఎల్ 2018 నుంచి 2024 వరకు పాంటింగ్ ఢిల్లీ క్యాపిటల్స్కు హెడ్ కోచ్గా వ్యవహరించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందే పాంటింగ్ పంజాబ్ హెడ్ కోచ్గా బాధ్యతలు చేపట్టాడు. అతను కూడా పృథ్వీ షా కోసం బిడ్ వేయలేదు.

# రూ. 7 కోట్లు.. 7 వికెట్లు!
## చరిత్ర సృష్టించిన పంజాబ్ కింగ్స్ బౌలర్..!



సౌతాఫ్రికా స్టార్ పేసర్, పంజాబ్ కింగ్స్ బౌలర్ మార్కో జాన్సెన్ చరిత్ర సృూష్టించాడు. 120 ఏళ్ల టెస్ట్ రికార్డ్ను అందుకున్నాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 7 కోట్ల భారీ ధరను సొంతం చేసుకున్న మార్కో జాన్సెన్.. సొంతగడ్డపై శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్ట్లో ఏడు వికెట్లు పడగొట్టాడు. దాంతో పర్యాటక శ్రీలంక 42 పరుగులకే కుప్పకూలింది.
ఐపీఎల్ ధర ఇచ్చిన ఉత్సాహమో ఏమో కానీ మార్కో జాన్సెన్ ఈ మ్యాచ్లో నిప్పులు చెరిగాడు. తన పేస్, బౌన్స్తో ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తించాడు. 35 బంతులు మాత్రమే బౌలింగ్ చేసి 7 వికెట్లు పడగొట్టాడు. దాంతో 120 ఏళ్ల టెస్ట్ రికార్డ్ను సమం చేశాడు. 1904లో ఆస్ట్రేలియా బౌలర్ హ్యూజ్ ట్రంబల్ 35 బంతుల్లో 7 వికెట్లు తీసాడు. ఇన్నాళ్లకు మార్కో జాన్సెన్ మళ్లీ ఈ ఫీట్ సాధించాడు.
దర్బన్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్లో 191 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ టెంబా బవుమా(117 బంతుల్లో 9 ఫోర్లు, సిక్సో 70) హాఫ్ సెంచరీతో రాణించగా.. కేశవ్ మహరాజ్(35 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్తో 24) పర్వాలేదనిపించాడు. శ్రీలంక బౌలర్లలో అసిత ఫెర్నాండో(3/44), లాహిరు కుమారా(3/70) మూడేసి వికెట్లు తీయగా.. విశ్వా ఫెర్నాండో, ప్రభత్ జయసూర్య రెండేసి వికెట్లు తీసారు.
అనంతరం బ్యాటింగ్కు దిగిన శ్రీలంక తొలి ఇన్నింగ్స్లో 13.5 ఓవర్లలో 42 పరుగులకు కుప్పకూలింది. కామిందు మెండిస్(13), లాహిరు కుమార(10 నాటౌట్) డబుల్ డిజిట్ స్కోర్ చేశారు. ఐదుగురు బ్యాటర్లు డకౌటయ్యారు. మార్కో జాన్సెన్(7/13) ఏడు వికెట్లు తీయగా.. గెరాల్డ్ కోయిట్జీ(2/18) రెండు వికెట్లు పడగొట్టాడు. కగిసో రబడాకు ఓ వికెట్ దక్కింది.అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌతాఫ్రికా రెండో రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 45 పరుగులు చేసింది.

## కేన్ మామకు హార్ట్బ్రేక్.. తృటిలో సెంచరీ మిస్!



గాయం నుంచి కోలుకుని తిరిగొచ్చిన న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ తృూటిలో సెంచరీ కోల్పోయాడు. స్వదేశంలో హాగ్లీ ఓవల్ వేదికగా ఇంగ్లండ్తో జరుగుతున్న తొలి టెస్టులో 93 పరుగుల వద్ద ఔటై శతకాన్ని చేజార్చుకున్నాడు. సెప్టెంబర్లో శ్రీలంక పర్యటనలో కేన్ మామ గాయపడిన విషయం తెలిసిందే. దీంతో టీమిండియాతో టెస్టు సిరీస్కు కూడా దూరమయ్యాడు. రెండు నెలల అనంతరం పూర్తిస్థాయిలో కోలుకున్న విలియమ్సన్ ఇంగ్లండ్ సిరీస్తో రీఎంట్ర ఇచ్చాడు.
విలియమ్సన్ 197 బంతుల్లో 93 పరుగులు చేశాడు. పది బౌండరీలు బాదాడు. అయితే శతకానికి చేరువలో అట్కిన్సన్ వేసిన ఎక్స్ట్రా బౌన్స్ను అంచనా వేయడంలో విఫలమైన కేన్ బ్యాక్వర్డ్ పాయింట్లో క్రాలే చేతికి చిక్కాడు. గత ఆరేళ్లలో టెస్టుల్లో విలియమ్సన్ 90ల్లో ఔటవ్వడం ఇదే ప్రథమం. 2018 తర్వాత తన 13.. 90+ స్కోర్లు శతకాలుగానే మార్చాడు. కాగా, విలియమ్సన్తో పాటు కెప్టెన్ టామ్ లాథమ్ (47; 54 బంతుల్లో, 6 ఫోర్లు), గ్లెన్ ఫిలిప్స్ (41 బ్యాటింగ్; 58 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్) రాణించడంతో తొలి రోజు ఆట ముగిసేసరికి న్యూజిలాండ్ 83 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి 319 పరుగులు చేసింది.
ఓటమి బాధతో కేన్ విలియమ్సన్ సంచలన నిర్ణయం ఓటమి బాధతో కేన్ విలియమ్సన్ సంచలన నిర్ణయం
టాస్ ఓడి బ్యాటింగ్కు వచ్చిన న్యూజిలాండ్ ఆదిలోనే వికెట్ కోల్పోయింది. ఓపెనర్ డెవాన్ కాన్వేను (2; 8 బంతుల్లో) అట్కిన్సన్ ఔట్ చేశాడు. మరో ఓపెనర్ టామ్ లాథమ్తో కలిసి వన్డౌన్లో వచ్చిన విలియమ్సన్ ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. టామ్ లాథమ్, రచిన్ రవీంద్ర(34; 49 బంతుల్లో, 3 ఫోర్లు), డారిల్ మిచెల్ (19; 47 బంతుల్లో)లతో కలిసి వరుసగా అర్ధశతక భాగస్వామ్యాలు నమోదు చేశాడు. కాగా, శతకానికి చేరవలో అట్కిన్సన్ బౌలింగ్లో వెనుదిరిగాడు.
విలియమ్సన్ ఔటైన కాసేపటికే టామ్ బ్లండెల్ (17; 32 బంతుల్లో, 2 ఫోర్లు), నాథన్ స్మిత్ (3; 13 బంతుల్లో) కూడా పెవిలియన్కు చేరారు. కానీ టెయిలెండర్తో కలిసి గ్లెన్ ఫిలిప్స్ స్కోరుబోర్డును 300ను దాటించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ నాలుగు వికెట్లు, గస్ అట్కిన్సన్, బ్రిడన్ కార్స్ చెరో రెండు వికెట్లు తీశారు. కాగా, ఇటీవల జరిగిన ఐపీఎల్ వేలంలో కనీస ధర రూ.2 కోట్లతో వచ్చిన కేన్ విలియమ్సన్ అన్సోల్డ్గా మిగిలిపోయిన విషయం తెలిసిందే.

## హార్దిక్ పాండ్యా వీరబాదుడు



సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2024లో బరోడా టీమ్ వరుస విజయాలతో దూసుకెళ్తోంది. బుధవారం ఇండోర్ స్టేడియంలో తమిళనాడుతో జరిగిన మ్యాచ్లో మూడు వికెట్ల తేడాతో బరోడా గెలిచింది. 222 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆఖరి బంతికి ఛేదించి థ్రిల్లింగ్ విక్టరీని నమోదు చేసింది. ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా దూకుడు బ్యాటింగ్తో హాఫ్ సెంచరీ సాధించాడు. ఆరవ స్థానంలో బ్యాటింగ్కు దిగిన పాండ్యా .. ప్రత్యర్థి బౌలర్లకు చెమటలు పట్టించాడు. కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్ను అందుకున్నాడు. మొత్తం 30 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఏడు సిక్సర్లతో 69 పరుగులు బాదాడు. హార్దిక్తో పాటు భాను పానియా 42 పరుగులతో రాణించాడు. దీంతో బరోడా టీమ్ ఏడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. బౌలర్లలో మెరివాలా మూడు వికెట్లు పడగొట్టగా, మహేశ్ పతియా, వినాంద్ రత్వా తలో వికెట్ తీశారు.

సూర్య cinema@suryaa.com
హైదరాబాద్
శుక్రవారం
29 నవంబర్ 2024

సూర్య సినిమా

# మీరిచ్చిన గ్రాండ్ వెల్‌కమ్ జీవితంలో మరిచిపోలేను : అల్లు అర్జున్




పుష్ప-2 ది రూల్ ఇప్పుడు భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రమిది. ఇండియాస్ బిగ్గెస్ట్ ఫిలింగా రూపొందిన ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నట విశ్వరూపం చూడబోతున్నారు. బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభ, ఆయన క్లాస్ టేకింగ్‌తో ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ చిత్రంగా నిలవబోతుంది. ప్రపంచ స్థాయి నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ ఈ ప్రాజెక్ట్‌ను ఎంతో అత్యున్నతంగా హై బడ్జెట్‌తో నిర్మించారు. డిసెంబరు 5న చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. కాగా ఈ చిత్ర ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. అంతేకాదు ఈ చిత్రానికి సంబంధించిన ప్రతి ఈవెంట్ సన్సేషన్ అవుతుంది. ఇటీవల బీహార్‌లోని పాట్నాలో జరిగిన పుష్ప-2 ట్రైలర్ లాంచ్ వేడుక ఇండియా మొత్తం హాట్‌టాపిక్‌గా నిలిచింది. చెన్నయ్‌లో జరిగిన వైల్డ్ ఫైర్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్‌గా నిలిచింది. ఐకాన్ స్టార్ ఎక్కడికి వెళితే అక్కడ ఆయన అభిమానులు గ్రాండ్ వెల్‌కమ్ పలుకుతున్నారు. తాజాగా ఈ చిత్రం మరో గ్రాండ్ ఈవెంట్ కేరళలోని కొచ్చిలో ఎంతో ఘనంగా జరిగింది. కేరళలో మల్లు అర్జున్‌గా అత్యధిక అభిమానులు ఉన్న తెలుగు హీరోగా పేరున్న అల్లు అర్జున్‌కు అక్కడ అశేష జనాదరణ లభించింది. ఈ వేడుకలో ఐకాన్‌స్టార్ అభిమానులు ఎంతో సందడిగా కనిపించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ ' థ్యాంక్యూ కేరళ. మీ అడెంప్టెడ్ సన్ మల్లు అర్జున్‌కు మీరిచ్చిన ఈ గ్రాండ్ వెలకమ్ మరిచిపోలేనిది. గత 20 ఏండ్ల నుంచి మీరు నాపై ప్రేమ చూపిస్తున్నారు. ఈ సినిమా కెరీర్‌లో చాలా ప్రత్యేకం. ఈ చిత్రంలో మలయాళ గొప్ప నటుడు ఫహాద్ ఫాజిల్‌తో పనిచేయడం ఆనందంగా వుంది. ఈ సినిమాలో ఆయన నటన చూసి మీరంతా గర్వపడతారు. నా సినిమా కోసం మీరు మూడేళ్లు గా వెయిట్ చేస్తున్నందుకు కృతజ్ఞతలు. తప్పకుండా ఇక నుంచి తొందరగా సినిమాలు చేస్తాను. ఈ సినిమాలో రష్మిన తన నటనతో ఈ మెప్పిస్తుంది. రష్మికతో పనిచేయడం ఎంతో కంఫర్ట్‌గా అనిపించింది. రష్మిక ప్రజెన్స్‌తో సినిమా చాలా బెటర్ అయ్యింది. సుకుమార్ నా కెరీర్‌లో ఆర్యను ఇచ్చాడు. ఆర్య చిత్రంతోనే నా మార్కెట్ కేరళలో స్టార్ట్ అయ్యింది. దర్శకుడు సుకుమార్ వల్లే నేను మీకు దగ్గరయ్యాను. నా కెరీర్‌లో దేవి శ్రీప్రసాద్ ఎన్నో సూపర్‌హిట్ సాంగ్స్ ఇచ్చాడు.

## కెసిఆర్ చిత్రానికి ఆస్కార్ అవార్డు



విభూది ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ పై గ్రీన్ ట్రి ప్రొడక్షన్స్ ద్వారా ఈనెల 22వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం కేశవ చంద్ర రమావత్. గరుడవేగ అంజి సినిమాటోగ్రఫీ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి చరణ్ అర్జున్ సంగీతం అందించారు. జబర్దస్త్ నటుడు రాకింగ్ రాకేష్, అనన్య కృష్ణన్ ప్రధాన పాత్రలుగా తాగుబోతు రమేష్, జోర్దార్ సుజాత, తనికెళ్ల భరణి ధనరాజ్, మైమ్ మధు తదితరులు కీలకపాత్రలో పోషించారు. అయితే ఈ చిత్రాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ హరీష్ రావు మరికొందరు పార్టీ కార్యకర్తలతో కలిసి చూడడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... "జబర్దస్త్ తో అందరికీ పరిచయమై వెండి తెరకు చేరిన రాకేష్‌కి, అలాగే ఈ చిత్రంలో పనిచేసిన కళాకారులకు, సినిమా టీంకు నా హృదయపూర్వక అభినందనలు. ఈ చిత్రం చాలా అద్భుతంగా తీశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందుకి ఆ తర్వాతకి ప్రజల జీవితాలు ఎలా ఉన్నాయి అనేది చూపిస్తూ ఓ మంచి ప్రేమ కథతో తెలంగాణ గ్రామీణ వాతావరణానికి జోడించి ఈ చిత్రం తీయడం జరిగింది. సెంటిమెంటులతో మంచి ఎమోషన్‌తో ఈ చిత్రాన్ని ఎక్కడ బోర్ కొట్టకుండా చిత్రం తెరకెక్కించారు. ఒక వైపు తెలంగాణ అభివృద్ధి చేసిన తీరును చూపిస్తూ గ్రామీణ వాతావరణం జీవితాలను వారి జీవనశైలి చాలా అద్భుతంగా చూపించారు. మరొకసారి ఈ చిత్రాన్ని అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. రాకేష్ ముందు ముందు మరెన్నో సందేశాత్మక సినిమాలను తీయాలని కోరుకుంటున్నాను" అన్నారు.

## ఇంట్రస్టింగ్ టీజర్ శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్-యదు వంశీ


వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న మూవీ 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్'. ఈ క్రైమ్ థ్రిల్లర్ కి రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించిన ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా విడుదల చేయనున్నారు. ప్రమోషనల్ మెటీరియల్ ఇప్పటికే పాజిటివ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. మేకర్స్ టీజర్ లాంచ్ చేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆత్మాహుతి దాడికి సంబంధించిన బ్రేకింగ్ న్యూస్‌తో టీజర్ ప్రారంభమవుతుంది. ఒక



పోలీసు అధికారి తనకి క్రిడెట్ వచ్చేలా ఓ క్రిమినల్ కేసును ఛేదించడానికి ఒక తెలివైన డిటెక్టివ్‌ని సాయం కోరుతూ ఆ పనిని శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్‌కి అప్పగిస్తాడు. టీజర్ మూవీ ప్రిమైజ్ ని ఆసక్తికరంగా పరిచయం చేస్తోంది. వెన్నెల కిషోర్ లీడ్ రోల్ హ్యూమర్, ఇంటెలెజెంట్ బ్లెండ్ తో ఆకట్టుకుంది, కేసులను పరిష్కరించడంలో అతని యూనిక్ స్టయిల్‌ని ప్రజెంట్ చేస్తోంది. వెన్నెల కిషోర్ తన పాత్రలో ఒదిగిపోయారు. టీజర్ లాంచ్ ఈవెంట్ లో దర్శకుడు యదు వంశీ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మూవీ టీమ్ అందరికీ కంగ్రాజులేషన్స్. వంశీ నందిపాటి మంచి సినిమాలని సపోర్ట్ చేస్తున్నారు. 2018, కమిటీ కుర్రాళ్ళు, రీసెంట్‌గా రిలీజ్ అయిన క.. ఇవన్నీ అద్భుతమైన విజయాలతో అలరించాయి. వంశీ గారిది నిజంగా గోల్డెన్ హ్యాండ్. మంచి కంటెంట్ ఎక్కడుంటే అక్కడికి వెళ్తున్నారు. ఆడియన్స్ కూడా కంటెంట్ ఉంటే చిన్న సినిమాని కూడా చాలా పెద్ద విజయాన్ని అందిస్తున్నారు. కమిటీ కుర్రాళ్ళు, అయ్, క సినిమాలు అది ప్రూవ్ చేశాయి. 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్' టైటిల్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. చంటబ్బాయి తాలూకా అనే ట్యాగ్ పెట్టడం చాలా ఆసక్తికరంగా ఉంది. ఇలాంటి ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్స్ తెలుగులో చాలా తక్కువగా వస్తుంటాయి. మంచి డిస్ట్రిబ్యూటర్స్ ఉంటేనే ఇలాంటి మంచి సినిమాలు ప్రేక్షకులు ముందుకు వెళ్తాయి. వంశికి గుడ్ లక్. ఇలాంటి మంచి సినిమాలకు సపోర్ట్ చేసినందుకు థాంక్యూ వెరీ మచ్. రైటర్ మోహన్ చాలా మంది లెజెండరీస్ దగ్గర వర్క్ చేశారు. తప్పకుండా ఈ సినిమాతో ఆయనకు మంచి సక్సెస్ వస్తుంది. అనన్య చాలా మంచి మంచి సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. ఇది కూడా చాలా మంచి సినిమా అవుతుందని కోరుకుంటున్నాను. అందరికీ గుడ్ లక్' అన్నారు.

## తుది దశలో హరి హర వీర మల్లు పార్ట్-1

ప్రాంతీయ భాషా చిత్రాలతోనే జాతీయ స్థాయి గుర్తింపు పొందిన అతికొద్ది మంది కథానాయకులలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఒకరు. ఆయన తన సినీ ప్రయాణంలో తొలిసారిగా 'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' అనే పీరియాడికల్ యాక్షన్ సినిమాలో నటిస్తున్నారు. ప్రేక్షకులకు ప్రత్యేకమైన మరియు మరపురాని థియేట్రికల్ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో నిర్మాతలు భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇటీవల చిత్ర బృందం, హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఆధ్వర్యంలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్రీకరించింది. పవన్ కళ్యాణ్‌తో పాటు 400 - 500 మంది పాల్గొన్న ఈ భారీ యుద్ధ సన్నివేశం కోసం యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ని ప్రత్యేకంగా నియమించారు. ఈ యుద్ధ సన్నివేశం అద్భుతంగా రావడంతో చిత్ర బృందం ఎంతో సంతోషంగా ఉంది. 'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' చిత్రానికి సంబంధించి తాజాగా నిర్మాతలు కీలక విషయాన్ని పంచుకున్నారు. సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఈ వారాంతంలో విజయవాడలో ఆఖరి షెడ్యూల్ ప్రారంభం కానుంది.




## ప్రేక్షకుల మనసులో నిలిచిపోయే బచ్చల మల్లి



హీరో అల్లరి నరేష్ తన అప్ కమింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బచ్చల మల్లి'లో కంప్లీట్ మాస్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు. టీజర్ మెయిన్‌గా అల్లరి నరేష్ పాత్రపై ఫోకస్ చేస్తోంది. అల్లరి నరేష్ క్యారెక్టర్ ని కేర్ ఫ్రీ, మొండిపట్టుదల, మూర?త్వం వ్యక్తిగా టీజర్ హైలెట్ చేస్తోంది. అమృత అయ్యర్ క్యారెక్టర రిజెక్ట్ చేసినప్పటికీ ధైర్యంగా ఆమెతో ఫ్లర్ట్ చేస్తాడు. టీజర్ అతని రెబల్, నిర్లక్ష్య వైఖరి చూపిస్తోంది. అతను ఇతరుల అభిప్రాయాలని పట్టించుకోకుండా తన స్వంత నిబంధనలపై జీవితాన్ని గడపాలని నిశ్చయించుకున్నాడు. నరేష్ పాత్ర పిల్లల నుంచి విరాళాల పెట్టెను తీసుకున్నప్పుడు, అతని రియల్ నేచర్ ని ప్రజెంట్ చేసే మూమెంట్ తో టీజర్ ఎండ్ అయ్యింది. నరేష్ మాస్ లుక్, అతని పెర్ఫార్మెన్స్ కంప్లీట్ చేస్తూ ఈ మాస్ క్యారెక్టర్‌కి డెప్త్ తీసుకొచ్చింది.

## నాగశౌర్య యాక్షన్ షెడ్యూల్

హీరో నాగ శౌర్య తన నూతన చిత్రాన్ని డెబ్యు టెంట్ రామ్ దేశిన (రమేష్) దర్శకత్వంలో చేస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వైష్ణవి ఫిలింస్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తు న్నారు. తాజాగా ఈ చిత్రం షూటింగ్ షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీక్వెన్స్‌ని చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ డీవోపీగా పనిచేస్తుండగా హారిస్ జయరాజ్ తెలుగు సినిమాకి కంబ్యాక్ ఇస్తూ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ను రాజీవ్ నాయర్ పర్యవేక్షించగా, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్ గా పని చేస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే ఈ చిత్రం 60శాతం షూటింగ్ పూర్తి చేసుకుంది. త్వరలో టైటిల్, ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేయడానికి టీం సన్నాహాలు చేస్తున్నారు.



## రిచ్ అనుకోను



సౌత్‌లో హీరోయిన్‌గా పరిచయం అయ్యి ప్రస్తుతం బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు దక్కించుకుని వరుసగా సినిమాలు చేస్తున్న ముద్దుగుమ్మ తాప్సి. బాలీవుడ్‌లో మొదట లేడీ ఓరియంటెడ్ సినిమాలు మాత్రమే చేస్తూ వచ్చిన తాప్సి ఇప్పుడు హీరోలకు జోడీగా సినిమాలు చేస్తోంది. బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్‌తో కలిసి డుంకీ సినిమాలో నటించడం ద్వారా పాన్ ఇండియా స్థాయిలో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు మాత్రమే చేస్తూ, స్కిన్ షోకి కాస్త దూరంగా ఉంటున్న తాప్సి ముందు ముందు మరిన్ని మంచి హిందీ సినిమాలతో వస్తానం టోంది. రెగ్యులర్‌గా ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే తాప్సి ఇటీవల వారసుల విషయంలో షాకింగ్ వ్యాఖ్యలు చేసింది. తాను కెరీర్ ఆరంభంలో అవకాశాల కోసం చాలా ఇబ్బంది పడ్డాను అని, వారసులకు దక్కినంత ఈజీగా ఆఫర్లు బయటి నుంచి వచ్చిన వారికి ఆఫర్లు లభించవు అంటూ చెప్పుకొచ్చింది. ఇప్పటికీ బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూ ఉన్న ఈ అమ్మడు ముందు ముందు సౌత్ సినిమాలోనూ నటించాలని భావిస్తున్నట్లుగా చెప్పుకొచ్చింది. తెలుగులో ఈమె సినిమాలు చేయక చాలా కాలం అయింది. మంచి ఆఫర్లు వస్తే నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తాప్సి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సాధారణంగా పేదవాడిగా పుట్టడం నీ తప్పు కాదు, కానీ పేద వాడిగా చావడం నీ తప్పు అంటూ చాలా మంది ఆర్థిక సలహాలు ఇచ్చే వారు, పెద్ద వారు చెబుతూ ఉంటారు. కానీ తాప్సి మాత్రం తాను రిచ్‌గా చనిపోవాలని కోరుకోవడం లేదు. కానీ ఉన్నంత కాలం చాలా రిచ్‌గా ఉండాలని మాత్రం ఆమె కోరుకుంటుంది. అంటే తాను సంపాదించింది తన తర్వాత తరాలకు కాకుండా, తానే రిచ్ గా జీవితాన్ని అనుభవించాలని భావిస్తుంది. అందుకోసం ఆమె ఉన్నంత కాలం చాలా సంతోషంగా, సుఖంగా ఉండటం కోసం భారీగా ఖర్చు చేయాలని అనుకుంటుందట.

## 'నా నా హైరానా' చార్ట్ బస్టర్ సాంగ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. భారీ అంచనాల నడుమ 2025లో విడుదలవుతున్న పాన్ ఇండియా మూవీ. ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ భాషల్లో సంక్రాంతి సందర్భంగా జనవరి 10న విడుదలవుతుంది. విడుదల తేది దగ్గరవుతున్న కొద్ది రామ్ చరణ్, కియారా అద్వానీ జోడీ మధ్య కెమిస్ట్రీని స్టార్ డైరెక్టర్ శంకర్ ఎంత గొప్పగా తెరకెక్కించారోనని అభిమానులు, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు ఈ నిరీక్షణకు తెరపడింది. ఈ చిత్రం నుంచి రొమాంటిక్ సాంగ్ విడుదలైంది. తెలుగులో 'నా నా హైరానా'.. హిందీలో 'జానా హైరాన్ సా'.. తమిళంలో 'లై రానా' అంటూ మెలోడీ ఆఫ్ ది ఇయర్‌గా ఈ పాట ప్రేక్షకులను సమ్మోహనపరుస్తోంది. ఈ పాటను తెలుగులో రామజోగయ్యశాస్త్రి రాయగా, తమిళంలో వివేక్, హిందీలో కౌశర్ మునీర్ రాశారు. ఈ పాటకు సంబంధించిన బీటీఎస్‌కు కూడా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఇక రామ్ చరణ్, కియారా అద్వానీ జోడీ పాటలోని స్వచ్ఛతను హావభావాల రూపంలో పలికించారు. పాట విడుదల కాగానే ఆడియెన్స్ నుంచి అమేజింగ్ రెస్పాన్స్ వస్తోంది. ప్రేమలో ఉన్న హీరో హీరోయిన్లు ఒకరిపై ఒకరికి మనసులోని ప్రేమ భావాలు పదాల రూపంలో అందంగా అమర్చినట్లు కుదిరాయి. ఇక మేకింగ్ విషయానికి వస్తే శంకర్ మరోసారి పాటలను చిత్రీకరించటంలో తనకు తానే సాటి అని మరోసారి నా నా హైరానా పాటతో నిరూపించుకున్నారు. న్యూజిలాండ్‌లో ఈ పాటను ఇండియాలోనే ఇప్పటి వరకు ఎవరూ చిత్రీకరించని విధంగా రెడ్ ఇన్‌ఫ్రా కెమెరాతో చిత్రీకరించారు. ఒక్కో సన్నివేశం ఒక్కో పెయింటింగ్‌లా విజువల్ బ్యూటీతో పాట మనసుని తేలిక పరుస్తోంది. మళ్లీ మళ్లీ చూడాలనుకునేంత గొప్పగా పాటలోని ప్రతీ ఫ్రేమ్ ఉంది. ఇక మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఈ పాటను ఫ్యూజన్ మెలోడీ (వెస్ట్రన్, కర్ణాటిక్ కాంబో)గా ట్యూన్ చేశారు. అలాగే బర్న్ టోన్స్‌ను ఉపయోగించారు.. రెండు మోనో టోన్స్‌ను ఓ స్టీరియో సౌండ్‌గా మార్చి ఈ పాటలో ఉపయోగించటం విశేషం.సారెగమ మ్యూజిక్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోన్నగేమ్ చేంజర్ సినిమాలోని ఈ పాటను శ్రేయా ఘోషల్, కార్తీక్ పాడారు. బాస్కో మార్టిస్ కొరియోగ్రఫీని అందించారు. ఈ పాటను విడుదల చేస్తున్నట్లుగా అనౌన్స్ చేసిన పోస్టర్ ప్రేక్షకుల్లో పాటపై అంచనాలను ఎంతగానో పెంచింది. ఇప్పుడు పాట విడుదలయ్యాక పాట వారి అంచనాలను మించి ఉందని అందరూ భావిస్తున్నారు. ఇప్పటి వరకు 'గేమ్ చేంజర్' సినిమా నుంచి విడుదలైన 'జరగండి జరగండి'... 'రా మచ్చా రా.. ' పాటలకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది.



## రామ్‌కోసం టాప్ టెక్నీషియన్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ చాలా కథలు విన్న తర్వాత ఎట్టకేలకు మహేష్ బాబు పచ్చిగొల్ల దర్శకత్వంలో సినిమాను చేసేందుకు రెడీ అయ్యారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో రూపొందుతున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలు ఇటీవలే జరిగాయి. పుష్ప 2 వంటి బిగ్గెస్ట్ మూవీని నిర్మించిన మైత్రి మూవీ మేకర్స్ వారి బ్యానర్‌లో రూపొందుతున్న సినిమా అవ్వడంతో రామ్22 సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమా ద్వారా మహేష్ బాబు సరికొత్త కథను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు అంటూ మేకర్స్ చెబుతూ సినిమాపై




అంచనాలు పెంచుతూ వస్తున్నారు. ఊర మాస్ నరేష్ తాజాగా ఈ సినిమా కోసం ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మధు నీలకందన్ వర్క్ చేయబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటించారు. సినిమా కాన్సెప్ట్ కి ఈయన సినిమాటోగ్రఫీ అయితేనే బాగుంటుంది అనే ఉద్దేశ్యంతో దర్శకుడు మహేష్ బాబుతో పాటు నిర్మాతలు భావించారని అందుకే ఆయన్ను రంగంలోకి దించేందుకు సిద్ధం అయ్యారని తెలుస్తోంది. ఆయన భారీ పారితోషికం డిమాండ్ చేసినా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తోంది. సూపర్ స్టార్ మోహన్‌లాల్ మూవీ మలైక్కోట్టై వాలిబన్‌కి సినిమాటోగ్రఫీ అందించడం ద్వారా విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న మధు నీలకందన్ తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లుగా రామ్ 22 సినిమాకు వర్క్ చేస్తాడనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. ఈ సినిమాలో రామ్‌కి జోడీగా భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల షూటింగ్ లాంచనంగా ప్రారంభం అయింది. రెగ్యులర్ షూటింగ్‌కి ఏర్పాట్లు జరుగుతున్నాయి. మైత్రి మూవీ మేకర్స్ వారు ఈ సినిమాను చాలా స్పీడ్‌గా నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగానే వరుసగా డేట్లు తీసుకున్నారని తెలుస్తోంది. సమ్మర్ చివరి వరకు సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే ఉద్దేశ్యంతో మహేష్ బాబు వర్క్ చేస్తున్నారని సైతం ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. మొత్తానికి రామ్, మహేష్ బాబు కాంబో మూవీ పై రోజు రోజుకు అంచనాలు పెంచుతూ వస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044